

# శివసాగర్ కవిత్వం

(1968 - 2008)

★ గెరిల్లా విప్లవ గీతాలు ★ జనం ఊపిరితో ★ పది వసంతాలు ★ నెలవంక ★ నడుస్తున్న చరిత్ర ★ యుద్ధచంద్రుడు

Scanned with CamScanner



నేను నిప్పును, నీరును
రణరంగంలో పోరాడే
లక్షలాది సైనికుల్లో
నేనొక సైనికుణ్ణి
సైనికుణ్ణి నేనే!
ర్రణ ర్రంగాన్నీ నేనే!

శివసాగర్ కవిత్వం (1968 - 2008)















Scanned with CamScanner

# శివసాగర్ కవిత్వం

## (1968 - 2008)

ప్రియమిత్రుడు చందుకు
ప్రేమతో
"వరకంటి" భరత్.

- గెరిల్లా విప్లవ గీతాలు
- జనం ఊపిరితో
- పది వసంతాలు
- నెలవంక
- నడుస్తున్న చరిత్ర
- యుద్ధ చంద్రుడు

'స్వేచ్ఛ' ప్రచురణలు
ఖమ్మం

Scanned with CamScanner

Sivasagar Kavitvam
(1968 – 2008)

by Sivasagar

*Edited by:* **Gurram Seetaramulu**

© Author

*First Edition:* **September, 2004**
*Reprint :* **February, 2008**

*Cover Painting :* **Kalla**

*Price:* **Rs.100/-**

*Published by*

**P. Annapurna**
Dubagunta (V), Via Vinjamur
Athmakur (M), Nellore Dist.

For Copies:

**Telugu Book House**
Kachiguda, Hyderabad.

**Navodaya Book House**
Kachiguda, Hyderabad.

**Gurram Seetaramulu**
Thallampadu, Khammam Dist.
e-mail: seetaramulu@gmail.com

*Printed at*

**Vipla Computer Services**
*(Designers & Multi Colour Offset Printers)*
Nallakunta, Hyderabad - 500 044
Ph: 27654003, 27676910, 27677078

Scanned with CamScanner



నా ప్రియ మిత్రుడు

డా॥ హరీష్ స్మృతికి

Scanned with CamScanner

# రెండవ ఎడిషన్‌కు ముందుమాట

శివసాగర్ కవితా సంకలనం మొదటి ఎడిషన్‌ను సాహితీ ప్రియులు స్వాగతించారు.

నా ప్రియమిత్రుడు డా. హరీష్ సంకలనం మొదటి ఎడిషన్‌ను అచ్చు వేయించే బాధ్యత తీసుకున్నారు.

ఇటీవల చనిపోయిన డా॥ హరీష్ స్మృతికి చిహ్నంగా శివసాగర్ కవితా సంకలనాన్ని ఆయనకు అంకితం ఇస్తున్నాం.

ఈ రెండవ ఎడిషన్ ప్రచురించడానికి బాధ్యతలు తీసుకున్న రాగమయి నా చెల్లాయి అన్నపూర్ణమ్మకు కృతజ్ఞతలు.

ఈ రెండవ ఎడిషన్ ఇంత మంచిగా తీసుకుని రావడానికి పూర్తి బాధ్యతలు తీసుకున్న గుర్రం సీతారాములుకు, సహకరించిన కరుణాకర్, గుడిపాటికి కృతజ్ఞతలు.

ఈ మా కృషిలో అండగా నిలిచిన విప్ల కంప్యూటర్ సర్వీసెస్ అధినేత యం. విజయసేనారెడ్డికి నా ప్రత్యేక అభినందనలు.

ఇప్పుడు నేను 77 సంవత్సరాల యువకున్ని. జీవితం చివరి ఘడియలలో, ప్రజా ఉద్యమ నిర్మాణంలోను, ప్రజా సాహిత్య సృజనలోనూ సముచిత పాత్ర నిర్వహించాలనే నా చివరి కోరిక.

ఈ ఎడిషన్‌లో 'యుద్ధ చంద్రుడు' విభాగంలో పది కవితలు చేర్చడం జరిగింది.

శివసాగర్ కవిత "చిరుచీకట్లో ప్రమిద" కావాలని ఆశిస్తో...

హైదరాబాద్
18-2-2008

\- శివసాగర్

Scanned with CamScanner

# మా మాట

శివసాగర్ గత నలభై సంవత్సరాలుగా కవితలు రాస్తున్నారు. ఆ కవితల నేపథ్యం ఆంధ్రదేశమే. మన ఆశలు, ఆకాంక్షలు- వైయుక్తిక మయినవీ, సామాజికమైనవీ శివసాగర్ కవిత్వంలో ప్రతిఫలించాయి. అలా జరగడానికి కారణం 'శివసాగర్' అనే ప్రత్యేక వ్యక్తిత్వం కలిగిన అద్దం మీద అవి ప్రతిబింబించాయి. అయితే అది మామూలు దర్పణం కాదు. అలాగని ఉన్నది ఉన్నట్లు చూపే సాధారణమైన అద్దమూ కాదు. అది రూప-సారాలను రెండింటినీ చూపే మార్క్సిస్ట్ అద్దం.

'ఉద్యమం నెలబాలుడు' నుంచి 'నడుస్తున్న చరిత్ర' దాకా సాగిన నాలుగు దశాబ్దాల కృషిలో సాయుధ పోరాట ప్రతిధ్వనులు మాత్రమేకాక 'నేను మరల వస్తాను' లాంటి ఆధ్యాత్మిక, వైయుక్తిక వ్యక్తీకరణలు కూడా పరమ కవిత్వంగా కనిపిస్తాయి.

మన ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబించే ఉద్యమాలు - ఆయా ఉద్యమాల నేపథ్యాలు - కవిత్వంలో ప్రతిఫలిస్తే, అవి తప్పకుండా వాటి వాటి ప్రత్యేకతలను కొత్తవైన ప్రతీకలతోనూ, పదబంధాలతోనూ, భావచిత్రాలతోనూ ప్రదర్శితమవుతాయి. అలా చేయడంలో 'శివసాగర్' ట్రెండ్ సెట్టర్! ఉదాహరణలు ఎన్నో....

సాయుధ పోరాటమే రాజకీయాలయినపుడు 'అడవిగాచిన' వెన్నెలని తిరస్కరించినా, అడవికీ - ఉద్యమాలకీ - వెన్నెలలకీ నూతన అవినాభావ సంబంధాన్ని ఆవిష్కరించినా - అనివార్యం చేసినా- దళిత వాదపు 'నల్లసూర్యుళ్ళ'ని ఆవాహన చేసినా 'శివసాగర్' తనదైన ముద్రను కవిత్వంపైనా అదీన్నూ ఆధునిక, ప్రగతిశీల, విప్లవ కవిత్వంపై వేసారు.

ఒకటి మాత్రం నిజం. శివసాగర్ కవిత్వం ఈ నలభై సంవత్సరాల తెలుగు వాళ్ళ ఉత్తమ (విప్లవ) సంస్కారంలో భాగం. మన జీవనపు వ్యక్తీకరణ. ఈ వ్యక్తీకరణ మనమందరం పదికాలాలు దాచుకోవాల్సిన కవిత్వం. దాచుకోవాల్సిన, గర్వించదగిన కవిత్వాన్ని అందించిన శివసాగర్ మనకు అపురూపమైన సాంస్కృతిక 'చెలికాడు'.

నాల్గు దశాబ్దాల కవిత్వాన్ని ప్రచురించడానికి అవకాశాన్ని మాకిచ్చి నందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. అయితే 'చెలికాని'కి కృతజ్ఞత చెప్పాలా!

10-09-2004 - ప్రచురణ కర్తలు

Scanned with CamScanner

# కృతజ్ఞతలు

శివసాగర్ కవిత్వం మీద ఉన్న అవ్యాజ అనురాగంతో ఈ కవితా సంకలనాన్ని వెలుగులోకి తీసుకరావడానికి పూనిక వహించిన 'స్వేచ్ఛ' ప్రచురణ కర్తలు డాక్టర్ హరీష్, సతీష్‌గార్లకు నా కృతజ్ఞతలు.

డాక్టర్ హరీష్ వరంగల్ మెడికల్ కాలేజిలో చదువుతున్న రోజుల్లో నాకు సన్నిహిత మిత్రుడు. అప్పుడు ఆయన మంచి కథలు రాసేవాడు. నామీద "శివరావు-కుక్కపిల్ల" అనే కథానిక రాశాడు.

సతీష్ తత్వశాస్త్రంలో ఉన్నత విద్యనభ్యసించాడు. ఇద్దరూ శివసాగర్ కవితా ప్రియులు.

ఈ పుస్తకానికి ముఖచిత్రం గీసిన ప్రముఖ చిత్రకారుడు 'కాళ్ళ'కు, అచ్చు వేయించే బాధ్యతను తీసుకున్న గుర్రం సీతారాములుకు, కవితలకు వివరణలు రాయడంలో, అస్వస్థతలో ఉన్ననాకు తోడ్పడిన నా కూతుళ్ళు డా॥అనుపమ, శ్రీదేవిలకు నా కృతజ్ఞతలు.

- శివసాగర్

విశాఖపట్నం,

12-07-2004

Scanned with CamScanner

# విషయ సూచిక


గెరిల్లా విప్లవ గీతాలు
చిరుగాలి సితారా సంగీతం - (చేరా)

జనం ఊపిరితో....
జన హృదయ స్పందన - (వరవరరావు)

పది వసంతాలు
కొడవలి కొస బయనెట్ గానేగాదు
పాటగాను పదునెక్కిన ఉద్యమం - (వరవరరావు)

నెలవంక - (శివసాగర్ మాట)

నడుస్తున్న చరిత్ర
నిత్య యవ్వనంతో భాసించే శివసాగర్ కవిత్వం - (గుడిపాటి)


## గెరిల్లా విప్లవ గీతాలు


| | | |
|---|---|---|
| 1. | చిరుగాలి సితారా సంగీతం - చేరా | 01 |
| 2. | తూర్పు పవనం వీచెనోయ్! | 09 |
| 3. | జేగంటలు | 11 |
| 4. | లెనిన్!! నా లెనిన్!! | 15 |
| 5. | మైక్రోస్కోపిక్ | 23 |
| 6. | నరుడో! భాస్కరుడా! | 25 |
| 7. | సత్యం చావదు(డు) | 28 |
| 8. | కొక్కొరోకో | 31 |
| 9. | మాతృఘోష | 33 |
| 10. | అలలు | 36 |
| 11. | చెల్లీ! చెంద్రమ్మ! పుట్టుపూర్వోత్తరాలు | 39 |
| 12. | నా చెల్లీ! చెంద్రమ్మా! | 43 |
| 13. | ఉద్యమం నెలబాలుడు | 50 |
| 14. | కార్మిక గీతం | 58 |

15. ఉరిపాట 61
16. అమ్మా! 67
17. లాంగ్‌మార్చ్ 68
18. ఇందిరిస్టు గారడీ 71
19. నా మల్లియ రాలెను 73
20. రుతు సంగీతం 74


## జనం ఊపిరితో...


21. జన హృదయ స్పందన - వరవరరావు 78
22. జనం ఊపిరితో... 87
23. కీచక వధ 88
24. ఖైదీ గీతం 89
25. శ్రీశ్రీ జ్ఞాపకాలు 93
25. ఓ పల్లెటూరి పేదరైతా! 96
26. 'కుట్రదారు' వాఙ్మాలం 99
27. ఓహో! విద్యార్థీ! 101
28. ఓ విలుకాడ తోటరాముని పాట ఎలా పుట్టింది!? 103
29. ఓ విలుకాడ!! 111
30. నేలతల్లి చెరను విడిపించగ 114
31. వివిలా! శాంటియాగొ! 116
32. కత్తుల కోలాటం ఆగదు 123


## పది వసంతాలు


33. కొడవలి కొస బయనెట్ గానేకాదు, పాటగానూ పదునెక్కిన ఉద్యమం - వరవరరావు 126
34. పేద పనులు - శివసాగర్ 133


Scanned with CamScanner

35. మాట్లాడే మైనా 142
36. ఏటికి ఎదురీదు వాళ్ళమురా! 143
37. రెడ్‌సిగ్నల్ 146
38. ఆకాశంలో సగం నీవు 152
39. కవితలు మూడు 153
40. దక్షిణవియత్నాం జాతీయ విముక్తి సేనల గీతం 154
41. ఉరికంబం వణికింది 155
42. ఊరేగింపు 156
43. కంసుని కంప్యూటర్ 157
44. పుట్టుకతో ప్రతిభావంతుడు 159
45. ఓ పువ్వు పూసింది 161
46. ఆమె 163
47. గంగ దాటెళ్ళకే చెల్లెమ్మా! 165
48. విర్రవీగే వియత్నమోడా! 168
49. పది వసంతాలు 173

## నెలవంక

50. కడలి జాగ్రత్త 179
51. అమరత్వం 181
52. అడవిలో వెన్నెల 182
53. అడుగుజాడ 183
54. కామ్రేడ్ డాక్టర్ 185
55. ఫినిక్స్ 188
56. కా॥ లెనిన్ అమ్మకు రాసిన ఉత్తరం 189

Scanned with CamScanner

57. ఏక్‌తార్ 193
58. సూర్యుడు 194
59. భోపాల్ ట్రాజెడీ 195
60. డామిట్ గురజాడా! 197
61. నెలవంక 213
62. శ్రీ శ్రీ 220
63. అమ్మా 224
64. నాకోసం ఎదురుచూడు 226
65. విదూషకుని ప్రేమలేఖ 229
66. జీవితం ఒక్కటి-జైళ్ళు అనేకం 233
67. నేను జాఫ్నాలో చనిపోయాను 235
68. తీన్ మిూన్ స్క్వేర్ 242
69. ఎరుపు 244

## నడుస్తున్న చరిత్ర

70. నిత్య యవ్వనంతో భాసించే శివసాగర్ కవిత్వం -గుడిపాటి 247
71. నడుస్తున్న చరిత్ర 263
72. మండుతోన్న మాదిగడప్పు 264
73. జ్ఞాపకాలు 266
74. ఫినిక్స్ 267
75. నల్లాటి సూరీడు 268
76. ప్రేమక్షణాలు-జ్ఞాపకాలు-యుగాలు 269
77. అమరులు మిణుగురు పురుగులు 276
78. పిచ్చివాడి పాదయాత్ర 278

Scanned with CamScanner

79. చిక్కుడు దొరకదు 279
80. జీవితమా! నాయవ్వనాన్ని తిరిగి నాకివ్వు 282
81. అల్లాహో అక్బర్! 283
82. ఖబడ్దార్! 286
83. సద్దాంకు ప్రేమలేఖ 288
84. బాగ్దాద్ బందోబస్తుకు చౌకీదార్లు కావలెను 290
85. ప్యాపిలి! ప్యాపిలి! 293
86. నేను 295
87. "రండి మమ్మల్ని రేప్ చెయ్యండి" 298

## యుద్ధచంద్రుడు

88. యుద్ధచంద్రుడు 303
89. కొడుకా! ఏసోబా! 304
90. దోసిళ్ళతో 308
91. నిద్ర గన్నేరు చెట్టు 309
92. అనామక గీతం 310
93. ప్రియా! రా! యుద్ధం ముగిసింది 312
94. నేరము - శిక్ష 314
95. చలపతి విజయవర్ధనం 316
96. మనిషెప్పుడూ అంకె కాదు 317
97. తస్లీమాను ఉరితీయండి! 319
98. సూర్యోదయమా! నన్ను ప్రేమించు 321
99. అయితే ఇరాక్ మీద బాంబులు వేయండి 323
100. ఒరే అమెరికా దేముడా! కాసేపాగు! 324

Scanned with CamScanner

# చిరుగాలి సితారా సంగీతం

సుమారు పాతికేళ్ళ కిందట ఇంగ్లీషులో ఒక పద్యం చదివాను. విప్లవ మహాప్రస్థానంలో మధ్యలో ఒకచోట విశ్రాంతికోసం మజిలీ చేసిన విప్లవకారుడు అడవి కాచిన వెన్నెలను సంబోధిస్తూ అంటాడు "నిన్ను గురించి నేను కవిత్వం రాయ లేను. నాకు చాలా పనులున్నై. కవిత్వం కన్నా నా ప్రజల విముక్తినాకు ముఖ్యం" అని అచ్చంగా ఇట్లాగే కాదు కాని దాని భావం ఇది. అది వియత్నాం ప్రజల ప్రియతమ నాయకుడు హో-చి-మిన్ పద్యానికి ఇంగ్లీషు అనువాదం. అవి నేను కవిత్వం రాసే రోజులు గనుక దానివల్ల ప్రభావితుణ్ణయి "మూగ వెన్నెల" అనే గేయం ఒకటి రాసి 'స్వతంత్ర'లో ప్రకటించాను. ఆ హో-చి-మిన్ పద్యం మళ్ళీ ఏ సంపుటంలోనూ కనపడలేదు.

శివసాగర్‌ను గురించి ఆలోచించినప్పుడల్లా నాకు హో-చి-మిన్ గుర్తొస్తాడు. శివసాగర్ రాసిన కొన్ని గేయాలు చదువుతుంటే పాతికేళ్ళ కిందట చదివిన ఆ పద్యం గుర్తొస్తుంది. హో-చి-మిన్, శివసాగర్ లకు రాజకీయమైన పోలికలు ఎంత బలంగా ఉన్నయ్యో చెప్పలేను. వియత్నాం ప్రజలు హో-చి-మిన్ నాయకత్వాన సమైక్య స్వతంత్ర ప్రజాతంత్ర వియత్నాంను సాధించుకున్నారు. భారత విప్లవ ఉద్యమం నెలబాలుడే ఇంకా ..

విప్లవ కార్యాచరణలో నిర్విరామ కృషిచేసిన కార్యకర్తలు అన్నంతవరకు గుర్తిస్తే వీళ్ళిద్దర్నీ పోల్చటంలో సామంజస్యం అర్థమవుతుంది.

'PRISON DAIRY' పేరుతో 1972లో అచ్చయిన హో-చి-మిన్ పద్యాలు చదివితే వీళ్ళిద్దరి మధ్య పోలికలు స్పష్టంగానే కనిపిస్తాయి. ఈ పోలికలు గుర్తించిన వాళ్ళు ఇంకా ఉన్నారనుకుంటాను. ప్రిజన్ డైరీ 34-35 పేజీల మధ్య వున్న జైలు బొమ్మ1974లో మొదటిసారి ప్రచురించిన 'ఖైదీ గీతం' ముఖచిత్రంగా వేసి మళ్ళీ ఈ పుస్తకంలో యధాతథంగా వేసారు. ఇది యాదృచ్ఛికమైన సంఘటన అనుకోను.

వీళ్ళిద్దరూ విప్లవకారులన్నది 'దాచేస్తే దాగని సత్యం' పోరాటానికి ముందు వీళ్ళు కవులవునోకాదో తెలీదు. కాని పోరాటంనుంచి విడదీయటానికి వీల్లేనిది

వీళ్ళ కవిత్వం, విప్లవకారుని అంతరంగం వీళ్ళ కవిత్వంలో కనిపించినంతగా ఇతరుల కవిత్వంలో కనిపించదు.

"పదునుదేరిన విప్లవదీక్షా కాఠిన్యం, మనుషుల మనసుల అంతరాంతరాలను స్పర్శించే ఊహల మార్దవం ఒకేచోట కలిసి ఉండడం అరుదైన సన్నివేశం" ఇట్లాంటి కలయికలు చరిత్ర అపురూపంగా ప్రసాదించే వరాలు.

హో-చి-మిన్ కవిత్వంలో నన్నాకర్షించింది కాల్పనికత. ఈ కాల్పనికతను నిర్వచించటం కష్టం. ఊహల్లో కలలుగనే శక్తినే కాల్పనికతగా భావిస్తాను. ఇది పుష్కలంగా ఉన్నవాడే మంచికవి అవుతాడు. ఆ శక్తి హో-చి-మిన్‌కు ఉంది, శివసాగర్‌కు ఉంది. విప్లవకవికి ఈ శక్తి తప్పనిసరిగా ఉండాలని వీళ్ళిద్దరూ రుజువు చేశారని అనుకుంటాను. "విప్లవకవులు తమ ప్రజల భవిష్యత్‌ను కలలు కంటారు. అట్లా కలలు కనగల కవులే గొప్ప కవిత్వం రాశారు. ఆ కలలు నిజం చెయ్యటం కోసమే పోరాటాలు విప్లవాలూ త్యాగాలూ."

జైలుగదిలో మధ్యాహ్నం కునుకుతీస్తూ డ్రాగన్ మీద ఎక్కి స్వర్గానికి ఎగిరి పోయినట్టు కలలు కంటాడు హో-చి-మిన్. తోటి ఖైదీల విషాద గాథలకు స్పందిస్తాడు. కటకటాల్లోంచి వెన్నెల సౌందర్యాన్ని దర్శిస్తాడు. కన్నీళ్ళ సిరాలో ముంచిన కలంతో నిర్బంధం మీద కవిత్వం రాస్తాడు. కటకటాల్లో భర్త! చూట్టానికి వచ్చిన భార్య బయట! వీళ్ళిద్దరికి మధ్యదూరం కొన్ని అంగుళాలే! కాని భూమ్యాకాశాల మధ్య ఉన్నంతదూరం ఉంది. వాళ్ళ కన్నీళ్ళ భాషను విన్నాడు హో-చి-మిన్.

విప్లవకారుడు నిర్బంధాన్ని సహించడు. స్వేచ్ఛ కోరుకుంటాడు. అయితే జైలులో కష్టజీవితాన్ని భరించలేక కాదు. త్యాగాలు చెయ్యటానికి భయపడి కాదు. ఇంకా ఎక్కువ త్యాగాలు చెయ్యటానికి అవకాశం కోసం అతనికి స్వేచ్ఛకావాలి. అమూల్యమైన కాలం నిర్బంధంలో వ్యర్థం కావటం బాధాకరం. అందుకే హో-చి-మిన్

"బానిసతనంకన్నా చావు మేలు
నా దేశంలో ప్రతిచోటా
తిరుగుబాటు జెండాలు ఎగురుతున్నాయి.
ఈ సమయంలో బందీగా ఉండటం

అబ్బా! ఎంత విచారకరం
యుద్ధరంగంలోకి ఉరకటానికి
నాకు కావాలి స్వేచ్ఛ"
అని బాధపడతాడు.

ఉద్యమాన్ని నెలబాలుడుగా ఊహించటంలోనే శివసాగర్ కాల్పనిక ధోరణి వ్యక్తమవుతున్నది. అలలపై కలలు కంటాడు. అలలపై నుంచి వచ్చే చిరుగాలి సితారా ధ్వనులకు పరవశిస్తాడు. మిత్రద్రోహంచేత శత్రు చేజిక్కి తన ప్రజలకు చందమామ చేత సందేశం పంపిస్తాడు. ఏమని? "జీవితాంతం వరకు ప్రజలకు సేవలు చేయ విఫలమైనందుకు తన్ను క్షమించమ"ని శత్రు శిబిరమునైన ఉగ్రనరసింహుణ్ణే నని, వైప్లవ్యగీతాన్నే ననీ సందేశం పంపుతాడు.

ఎన్నో రకాలుగా శివసాగర్ విప్లవ కవులకు మార్గదర్శకుడు. పోరాటబాటలో ప్రయాణం సంగతి సరే సరి. కవితా పద్ధతిలో మార్గదర్శకత సంగతి నేను ప్రధానంగా చెప్పదల్చుకున్నది. విప్లవకవి అయినవాడు అన్ని రకాల స్థాయిల్లో ఉన్న పాఠకులతోనూ కమ్యూనికేట్ చేయగలగాలి. విజ్ఞానవంతులైన చదువుకున్న వాళ్ళతో పాటు చదువురాని సామాన్య శ్రోతలవరకు సందేశం వెళ్ళాలి. ఆ అవసరాన్ని శివసాగర్ గుర్తించాడు. గుర్తించటమే కాదు. అన్ని మార్గాల్లోనూ ఉత్తమ కవిత్వాన్ని అందించాడు. "వివిలా శాంటియాగో" వంటి అత్యాధునిక ధోరణి కవితలు నాగరిక పాఠకులను ఆకట్టుకొంటాయి. చిలీ దేశంలో అలెండీ పతనాన్ని గురించి రాజకీయంగా సైద్ధాంతికంగా పాఠకుడికి ఒక దృక్పథాన్ని ఇస్తుంది. ఈ కవితా ఖండిక. చెల్లీ చెంద్రమ్మ, నరుడో భాస్కరుడా, విలుకాడ వంటి పాటలు సామాన్య ప్రజల బాణీల్లో, వాళ్ళ పలుకుబడితో సాగి వాళ్ళకు పరిచయమైన భాషలో సందేశాన్నందిస్తాయి. రెండు ధోరణుల్లోనూ కవితాశక్తి కుంటుపడకపోవటం విశేషం. ఒకే కవి వచన పద్యంలోనూ, జానపద శైలిపాటలోనూ, మాత్రాపద్యంలోనూ, సెటైర్‌లోనూ పరిణతి సాధించి సమాన ప్రతిభతో. ఉత్తమ కవిత్వాన్నందించడం అరుదు. 'కనిష్ఠ కాధిష్ఠిత కాళిదాసా' అన్నట్టు నాకు రెండో ఉదాహరణ దొరకటం లేదు. బహుశా చెరబండరాజు ఈ మార్గంలో కొంతవరకు ప్రయాణించాడను కుంటాను. తనకన్నా ముందటి కవుల ధోరణులను తన సొంతం చేసుకున్నాడు శివసాగర్. 'ఇందిరిస్టు గారడీ' వంటి గేయాల్లో శ్రీ శ్రీ గారి వెక్కిరింత ధోరణి,



Scanned with CamScanner

'నేను గిరిజనుడు సారించిన విల్లును, నేను రైతు కసితో విసిరిన గండ్రగొడ్డలిని'' అన్నప్పుడు తిలక్ వచనకవితావేగం కనిపిస్తాయి. వీటిని అనుకరణలని అనటం హ్రస్వదృష్టి అవుతుంది. ఉత్తమ కవి గాలిలోనుంచి ఊడిపడడు. తనకు పూర్వం ఉన్న గొప్ప కవులకు తగిన వారసుడిగా రంగం మీదకి వస్తాడు.

తెలుగు సాహిత్యంలో మొహమాటంలేని కటువైన బలమైన వ్యక్తీకరణను దిగంబర కవులు ప్రవేశ పెట్టారు. అయితే ఈ కటుత్వం 'అతి' అయితే మొరటు అయి జుగుప్సాకరంగా కావచ్చు. శివసాగర్‌లో అట్లాంటివి చాలా కొద్దిగా చోటు చేసుకున్నాయి. మైక్రోస్కోపిక్ లో అట్లాంటివి ఒకటి రెండు కనుపిస్తాయి.

శివసాగర్ జానపద బాణీల పాటల్లో ఒక విశిష్టత వుంది. ఏకకాలంలో పండిత పామరులను మెప్పించగల శక్తి వీటికి వుంది. జానపద గేయాల్లో కనిపించే భాషా సారళ్యంతోపాటు ఇతర సాహిత్యాల్లో కనుపించే భావ పరిణతి ఉంది. "విలుకాడ" పాటలో విప్లవవీరుని ప్రకృతి అంతా ఎట్లా కాపాడుకున్నదో వర్ణించిన తీరు జానపదరీతిని మించిన పద్ధతి.

తెలుగు పాఠకుల్లో చాలామంది శివసాగర్ పాటల విశిష్టతను గుర్తించారు. విరసానికి ఒక డైరెక్షన్ ఇచ్చిన పాటగా 'నరుడో భాస్కరుడా!' అనే పాటకు గుర్తింపు ఉంది. ఈ పాటను శ్రీశ్రీ కూడా చాలా మెచ్చుకున్నాడు. అట్లాగే "రుతు సంగీతం" "విలుకాడ," "వీటికి ఎదురీద వాళ్ళమురా!" "గంగ దాటెళ్ళకే చెల్లెమ్మా" అనే పాటలు కవి స్వయంగా కాని, ఇతరులుగాని పాడటం ద్వారా చాలా ప్రజాదరణ పొందినై. వాటి కవితా శక్తికి ప్రచారం సహకరించింది. అయితే అంతగా ఎక్కువ మంది గుర్తించంది శివసాగర్ వచన కవితాబలం. ఇంతకు పూర్వం వచన కవిత్వం అంత్యప్రాసలవల్లా, వాక్యంలో పదక్రమ వ్యత్యయం వల్లా, చమత్కార సంబోధనల వల్లా, అవహేళన వాక్యాల వల్లా బతికింది, లేక బతకాలని చూసింది. శివసాగర్ పూర్వ కవులంతా అట్లా రాశారని కాదు. అధిక ప్రచారంలో ఉన్న వచన కవిత్వం అట్లా ఉండేది. నిజానికి శివసాగర్ కవిత్వంలో కూడా అట్లాంటి ఖండికలు కొన్ని లేకపోలేదు. "రెడ్ సిగ్నల్", "లెనిన్" లాంటి వాటిల్లో ఈ ధోరణి తొంగి చూస్తుంది. చెప్పే విషయంలో బలంవల్లా, చెప్పే పద్ధతిలో నిజాయితీవల్లా శక్తిమంతమైన వ్యక్తీకరణవల్లా సూటిగా చెప్పి కవిత్వంగా ఒప్పించటం శివసాగర్ వచన కవిత్వంలో సాధించిన గొప్పతనంగా భావిస్తున్నాను. నినాదస్థాయికి ఎదిగిన గొప్ప వాక్యాలు

శివసాగర్ కవిత్వంలో చాలా ఉన్నై (గొప్ప కవిత్వమే నినాద స్థాయికి చేరగలుగుతుంది).

ప్రజలను సాయుధం చేస్తున్న రివల్యూషనరీ నేడు కవి, సూర్యోదయం కుట్ర కాదు, సూర్యుడు కుట్రదారుడు కాదు, శ్రీకాకుళ సూర్యోదయం కుట్రకాదు, గెరిల్లా సూర్యుడు కుట్రదారుడు కాదు వంటి వాక్యాలిట్లాంటివి. కవిశక్తిమంతుడైతే సూటిగా రాసిన వాక్యాలు కవిత్వమవుతాయనటానికి "వివి లాశాంటియాగో" ఒక స్పష్టమైన ఉదాహరణ. ("వెన్నెలా, పూలూ, మంచు, మలయ మారుతం, కొండలూ, సెలయేళ్ళూ - ఇట్లా ప్రకృతి సౌందర్యాన్ని గానం చెయ్యటం మన పూర్వపు వాళ్ళ కిష్టం. మనకాలంలో కవిత్వం ఉక్కు పద్యాల్లా ఉండాలి. కవులు శత్రువుమీద దెబ్బతీసే దళాలుగా ఏర్పడాలి." అంటాడు హో-చి-మిన్.)

శివసాగర్ కవితలో కనిపించే ఇంకో లక్షణం సింబాలిజం. కొన్ని కొన్ని సంకేతాల ద్వారా వస్తువును ధ్వనింప చెయ్యటమే ఈ సింబాలిజం "విలుకాడ" పాటలో విలుకాడు విప్లవవీరుడికి సంకేతం, "రుతు సంగీతం" అనే గేయం మొత్తం సంకేతాలమయం. "రుతుగీత" అనేది ఈనాటి విప్లవ వాతావరణానికి గుర్తు. ఓల్గా సోవియట్ యూనియన్‌కు, యాంగ్సీనది చైనాకు, గంగ భారతదేశానికి సంకేతాలు. సోషలిజం సాధనలో రష్యన్ మార్గం గడ్డకట్టుకుపోయిందనీ, చైనా మార్గం చైతన్యవంతంగా ఉందనీ, భారత విప్లవానికి అదే ఆదర్శమనీ రుతిగీతిలో శివసాగర్ సంకేతాలతో చెప్పారు. శివసాగర్ వాడిన సంకేతాలు కొత్తవే అయినా వాటిని అర్థం చేసుకోవటానికి తలబద్దలు కొట్టుకో అక్కర్లేదు.

పుస్తకాల్లో రాసినట్టు, నాయకులు చెప్పినట్టు మూసలో పోసినట్లు విప్లవాలు సాగవు. ఆటుపోట్లూ, గెలుపు ఓటములూ ఉంటాయి. అంతేకాక ఉద్యమ కార్యకర్తల్లో కార్యాచరణ పట్ల విభేదాలు, అవి ముదిరితే వైరుధ్యాలూ ఏర్పడొచ్చు. అవేవీ లేవనుకోవటం కళ్ళు మూసుకొని పాలు తాగటం. విప్లవ కారుడు కవి కూడా అయితే వీటికీ స్పందించకుండా ఉండలేడు. తన మనసులోని భావాల పొరలను విప్పకుండా ఉండలేదు. ఇట్లాంటి ఘట్టం, "ఏటికి ఎదురీదు వాళ్ళమురా!" అనే పాటలో సింబాలిక్‌గా వుంది. విప్లవోద్యమాన్ని పడవ ప్రయాణంగా పోల్చి అందులో తాత్కాలికంగా కలిగిన నష్టాల్ని "మొనగాడు తమ్ముణ్ణి మొసలి మింగేసింది, ఎదిగిన అమ్మణ్ణి ఏరు కాటేసింది" అని సూచించి తన సీనియర్ కామ్రేడ్‌కి "నీతి తప్పని



Scanned with CamScanner

వాళ్ళముర నీతోనే వుంటామురా" అని చిక్కుల్లోపడ్డ ఉద్యమంలో సహచరుడికి హామీ యిచ్చే ఇట్లాంటి పాట తెలుగు సాహిత్యంలో నాకింకొకటి కనపళ్ళేదు. నేనెరిగినంతవరకు ఇతర సాహిత్యాల్లోనూ నాదృష్టికి రాలేదు. ఉద్యమంలో అంతర్భాగమైన కవి మాత్రమే రాయగలిగిందీ పాట.

శివసాగర్ అనువాదాలు కొన్ని ఈ సంపుటంలో ఉన్నాయి. అందులో నాకు బాగా నచ్చింది "అమరులు" అనే పేరుతో మావో కవితకు చేసిన అనువాదం. దీని ఇంగ్లీషు మూలం నేను చూళ్ళేదు. చైనీస్ పురాగాథల ప్రస్తావన వుంది. కాబట్టి ఇది అనువాదమని తెలుస్తుంది. లేకపోతే "నా మల్లియ రాలెను! నీ మొగిలి కూడ రాలెను. నా మల్లియ, నీ మొగలి ఆకాశం చేరెను!" అనే పాదాలు చూస్తే దీన్ని అనువాదం అనుకోటం కష్టం. దీని సందర్భం తెలిస్తే ఈ పాట విశేషం ఇంకా అర్థమవుతుంది. చైనా విప్లవ పోరాటంలో భర్తను పోగొట్టుకున్న మహిళను ఓదారుస్తూ విప్లవ నాయకుడు రాసిన ఉత్తరం ఈ పాట. అప్పుడే మావో తన భార్యను కూడా పోగొట్టుకున్నాడట. తన కన్నీళ్ళతో ఆమె కన్నీళ్ళను తుడవటానికి ప్రయత్నించాడు ఆ మహానాయకుడు. విరామ మెరుగని విప్లవ కార్యాచరణలో... భర్తను పోగొట్టుకున్న ఒక భార్యను ఓదార్చటానికి మావోకు వ్యవధి దొరకటం ఒక్కటే విశేషంకాదు. ఆమె కష్టానికి ఎంతగా చలించాడో ఆ స్పందనంతా తెలుగు గీతంలో కనిపిస్తుంది. చైనా సంస్కృతిలో భాగమైన ఊహాకల్పిత గాథలు ఈ పాటలో మావో భావ తీవ్రతకు ఒదిగి పోయినయ్. అవి తెలుగు సంస్కృతికేమంత భిన్నంగా కనిపించటం లేదు, పేర్లు తప్ప.

ఈ సంపుటిలో కవితా ఖండికలన్నిటికి వ్యాఖ్యానం అవసరమనుకోను. అయితే కొన్నిటికి సందర్భం, మరికొన్నిటికి వివరణల లాంటి నోట్సు ఉంటే ఈ పుస్తకం పాఠకులకు చాలా ప్రయోజనకారిగా ఉండేది. ఆధునిక కవిత్వావగహనకి సందర్భ వివరణలు ఎంతో అవసరం. (ఈ ఎడిషన్‌లో వివరణలు చేర్చడం జరిగింది -శివసాగర్)

"ఒరిజినాలిటీ ఉన్న కవి భాషని యథాతథంగా వాడుకోడు. తాను చెప్పదల్చుకొన్న భావానికనుగుణంగా మలచుకొంటాడు. దాన్ని సాహిత్య విమర్శకులు డిక్షన్ అన్నారు. పాత మాటల్ని కొత్త అర్థాల్లో వాడుకోటం, ఉన్న మాటల్ని కొత్త కూర్పుతో వాడుకోటం ఈ డిక్షన్ లక్షణం!" ఉదాహరణకి "మహా ప్రస్థానం" అంటే స్వర్గానికి



Scanned with CamScanner

చేసే మహా ప్రయాణం. శ్రీశ్రీ దానర్థం మార్చేశాడు. అట్లాగే పరమేష్ఠి జూకాలు. లోహశ్యేనం. శ్రమైక జీవన సౌందర్యం మొదలైన పదాల కూర్పు శ్రీశ్రీకి ముందులేదు. శివసాగర్ కూడా అట్లా తన డిక్షన్‌ను తయారు చేసుకొన్నాడు. అలహాబాదు మహారాణి, అలహాబాదు షోకుపిల్లి, సత్యం చావదు, అలలుకనే కలలు, చిరుగాలి సితారా సంగీతం, ఉద్యమం నెలబాలుడు, లోకసభ తోలు బొమ్మలాట, బంజరు పెంజేరు పోరాటం, మాదా కబళం మహాసంగ్రామాలు, రక్కసి సర్పం (డ్రాగన్), బిగియించిన పిడికిట్లో సూర్యుడు ఉదయించెను శ్రీకాకుళ సూర్యోదయం వంటి పదాల కూర్పు, అర్థాల సమ్మేళనం శివసాగర్ తొలిసారిగా చేసినవి. ఆయన కవిత్వాన్ని గుర్తించడానికి ఒక్కొక్కప్పుడు కొండ గుర్తులు గా కూడా ఉపయోగపడతై.

సుమారు 1970 ప్రాంతంనుండి తెలుగు సాహిత్యంలో విప్లవ కవితా యుగంగా వర్ణిస్తారు. ఈ పది పన్నెండేళ్ళ కాలంలో విప్లవ కవిత్వం ఒక ప్రధాన ధోరణిగా తెలుగు సాహిత్య రంగాన్ని ఆక్రమించిందని దాని అర్థం. (ఇది సంఘంలో సభ్యత్వానికి సంబంధించింది కాదని వేరే చెప్పక్కర్లేదనుకుంటాను.) విప్లవ చైతన్యంలో నుంచి మాత్రమే కాక పోరాటంలో భాగంగా వచ్చిన కవి శివసాగర్. విప్లవ సాహిత్యంలో కాదు, మొత్తం తెలుగు సాహిత్యంలో కూడా శ్రీశ్రీ తరువాత గుర్తించదగిన బహుముఖ ప్రతిభావంతుడు శివసాగర్.

ఇక చిరుగాలి సితారా సంగీతం వినండి. పరవశించి నిద్రించటానిక్కాదు. ప్రజల గుండెల కొండల్లోమాటు కాసిట్రిగ్గర్ నొక్కటానికి.

1982 అక్టోబరు 12

- **చేరా**

Scanned with CamScanner



కష్టకాలంలో 'మాట సాయం చేసిన' విప్లవ
సాహిత్యోద్యమ నాయకుడు అమరుడు
కె.వి. రమణారెడ్డి (K.V.R) కి
సజల నేత్రాలతో అంకితం

నడుస్తున్న చరిత్ర
స్వేచ్ఛ ప్రచురణలు
ఖమ్మం

Scanned with CamScanner

# మరో మాట

ఇప్పుడు 'నడుస్తున్న చరిత్ర' దళిత ఉద్యమ సాహిత్యం నుండి ప్రపంచీకరణ సాహిత్యం వరకు వ్యాపించింది. ఇది "శంభూకుడు చిరునవ్వుతో రాముడిని వధిస్తున్నాడు" అనే చోట ఆరంభమై 'అల్లాహో అక్బర్', 'సద్దాంకు ప్రేమలేఖ', 'ఖబడ్దార్' వరకు విస్తరిస్తుంది. "శివసాగర్ కవితా సంకలనంలో ఇప్పుడు 'నడుస్తున్న చరిత్ర' లోని కవితలు లేకపోతే అతని కవితా ప్రస్థానం పూర్తిగాదు" అని గుడిపాటి నాకు రాసిన ఒకలేఖలో అన్నాడు. అంతేగాక, "మీ మొత్తం కవిత్వాన్ని అంచనా వేయటానికి అర్థం చేసుకోవటానికి 'ఉద్యమం నెలబాలుడు', 'నెలవంక' సంకలనాల తర్వాత కవిత్వం తప్పనిసరి" అని సరిగ్గానే రాశాడు.

విశాఖపట్నం
06-06-2004

# నిత్య యవ్వనంతో భాసించే శివసాగర్ కవిత్వం

"జీవితమా! నా యవ్వనాన్ని తిరిగి నాకివ్వు" అంటూ రెండేళ్ళ కిందట శివసాగర్ ఒక కవిత రాశారు. డెబ్బయ్యేళ్ళ పైబడిన వయసులో రాసిన కవిత ఇది. అనేకానేకసార్లు చదివాను. ఈ కవితలోని తాజాదనం, నవ్యత నన్ను దిగ్భ్రమకు లోను చేశాయి. చదివిన ప్రతి సందర్భంలోనూ అదే విస్మయం. శివసాగర్ కవిత్వశిల్పం ఎంత శక్తివంతమైందో తెలుసు. కానీ ఆయన కవితా శైలీ శిల్పాల విషయంలో ఈ తాజాదనాన్ని కాపాడుకోవటం ఎలా సాధ్యమైందనే ప్రశ్న మిగిలిపోయింది. ఒక సందర్భంలో ఇదే విషయాన్ని ప్రస్తావిస్తే తన కవిత్వంలో తాజాదనాన్ని వయస్సు పరిణామక్రమంలో కాకుండా కవితల వికాస పరిణామక్రమంలో చూడాలన్నారు శివసాగర్.

నిజమే!

ఆయన కవిత్వాన్ని అంతా ఒక చోట చేర్చి చదివినప్పుడు కూడా ఇదే భావం. ఎప్పటికప్పుడు ఒక కొత్తదనం సంతరించుకుంది ఆయన కవిత్వం. శివసాగర్ తొలుత పదిహేనో ఏట కవిత్వం రాశారు. అయితే 1968 ప్రాంతం నుండి ఇప్పటివరకు వచ్చిన కవిత్వం మాత్రమే మన ముందు ఉంది. ఈ మూడున్నర దశాబ్దాల శివసాగర్ కవిత్వ ప్రయాణంలో అనేక మలుపులున్నాయి. ఏ దశలోనైనా కవిత్వంలో సౌందర్యానికి ప్రాధాన్యమిచ్చారు. బహుశా తాజాతనానికి మూలబిందువుగా నిలిచిపోయింది. అందువల్లనే విప్లవ, దళిత కవిత్వాలలో ఆయనది గుర్తుండిపోయే స్వరం.

***

డిగ్రీ పూర్తి చేసి 1985లో ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లోకి అడుగుపెట్టే నాటికి శివసాగర్ కవితల్ని నేను అక్కడక్కడ చదివాను. అప్పటికి 'ఉద్యమం నెలబాలుడు' కవితా సంకలనం గురించి వినడమే తప్ప వెంటనే దొరకలేదు. 1986లో ఒక ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని అబిడ్స్‌లో



Scanned with CamScanner

ఫుట్‌పాత్‌మీద ఆ పుస్తకం కనిపించగా కొన్నాను. ఆ రాత్రి... ఆ తర్వాత అనేక రాత్రులు ఉద్యమం నెలబాలుడి కవిత్వాన్ని మళ్ళీ మళ్ళీ చదివాను. హాస్టల్ గదిలో ఒంటరిగా కూర్చుని ఆ కవిత్వాన్ని పైకి చదువుకున్న రాత్రులు ఎన్నో వున్నాయి. చాలా కవితలు అలా అసంకల్పితంగా గుర్తుండిపోయాయి. మిత్రులతో చర్చల్లో ఆ కవితల్ని కోట్ చేసిన సందర్భాలున్నాయి. ఒక్కమాటలో చెప్పాలంటే తెలుగులో విప్లవ కవిత్వంలో మళ్ళీ మళ్ళీ మరిన్ని సార్లు చదివింది శివసాగర్ కవిత్వమే.

'ఉద్యమం నెలబాలుడు' చదివిన ఆ రోజులకీ, ఇవాల్టికీ పరిస్థితులలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఆనాటికి సోవియట్ రష్యా పతనం కాలేదు. తూర్పు యూరోప్‌లో 'సోషలిస్టు' ప్రభుత్వాలు కుప్పకూలిపోలేదు. ప్రచ్ఛన్నయుద్ధం కొనసాగుతూనే వుండింది. దేశంలో రాజీవ్‌గాంధీ నూతన విద్యావిధానం, కంప్యూటరీకరణ గురించి చర్చలు జరుగుతుండేవి. నక్సలైట్లే దేశభక్తులన్న ఎన్టీఆర్ నక్సల్స్ అణచివేతని ముమ్మరం చేయడం, అందుకు నిరసనగా పౌరహక్కుల సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు ఉద్యమించడం వంటి చారిత్రక సన్నివేశాల కాలమది.

కానీ చూస్తుండగానే జాతీయంగా, అంతర్జాతీయంగా పెనుమార్పులు సంభవించాయి. గోర్బచేవ్ పెరిస్త్రోయికా, గ్లాస్‌నాస్త్‌లతో సోవియట్ పతనమైంది. 'సోషలిస్టు' రాజ్యాలు పేకమేడల్లా కూలిపోయాయి. అమెరికా ఆధిపత్యంలో ఏకధ్రువ ప్రపంచం ఏర్పడింది. గాట్, డబ్ల్యు.టి.వో. నేపథ్యంలో విస్తరించిన గ్లోబలైజేషన్ వర్ధమానదేశాలపై కనిపించని కత్తి దూసింది. తిరగబడిన ఇరాక్ వంటి దేశాలు అమెరికా కన్నెర్రకు గురయ్యాయి. తనకి ఎదురే లేదనుకున్న అమెరికా బెదిరే రోజులు కూడా వచ్చాయి. ఇటు మన సామాజిక, ఆర్థిక వ్యవస్థలు పెను ప్రకంపనలకి లోనయ్యాయి. మహత్తర ఆశయాలు, మహోన్నత ఉద్యమాలు సందేహాస్పదమయ్యాయి. కులం, మతం, ప్రాంతం, జెండర్ వంటి అంశాల ప్రాతిపదికగా కొత్త చైతన్యం నెలకొంది. ఇది తెలుగు నాట నూతన సామాజిక ఉద్యమాలకి పాదుగా పనిచేసింది. విభిన్న వర్గాల అస్తిత్వవాద ఉద్యమాలు సరికొత్త ప్రశ్నల్ని సంధించాయి. సుదీర్ఘ చరిత్ర కలిగిన ఉద్యమాలు వీట్నించి పాఠాలు నేర్చుకోవాల్సిన అనివార్య సందర్భం ఏర్పడింది. ఈ క్రమం ఇంకా కొనసాగుతూనే



Scanned with CamScanner

వుంది. ఈ నేపథ్యంలో శివసాగర్ 'ఉద్యమం నెలబాలుడు', 'నెలవంక' తదనంతర కవిత్వం ప్రాసంగికత (రెలవన్స్) ఏమిటనే ప్రశ్న రావడం సహజం.

***

రూపంలోనూ, సారంలోనూ శివసాగర్ కవిత్వం ప్రతి దశలోనూ పదునెక్కింది నూతన పనిముట్లతో చరిత్రని వ్యాఖ్యానించింది. కవిత్వానికి కొత్త సొగసుల్ని అద్దింది. వీటిని గమనిస్తూ శివసాగర్ కవిత్వ ప్రయాణంలోని విభిన్న దశల్ని అర్థం చేసుకుంటే గానీ ఆ కవిత్వం ప్రాసంగికత ఏమిటో బోధపడదు. మూడున్నర దశాబ్దాలలో శివసాగర్ రాసిన కవిత్వం రాశిలో తక్కువే. కానీ వాసిలో ఎంతో గుణాత్మకమైంది. నిత్యయవ్వనాన్ని సంతరించుకుంది. కాలాన్ని అధిగమించిన కవిత్వం ఆయనది.

శివసాగర్ కవిత్వంలో ప్రధానంగా నాలుగు దశాలున్నాయి.

1. విప్లవోద్యమ ఉధృతిలో రాసిన కవిత్వం. ఇదంతా నెలబాలుడు పుస్తకంలో ఉంది. ఈ పుస్తకం 1983లో వచ్చింది. ఇందులో 1968 నుంచి 1980 వరకు రాసిన కవిత్వం ఉంది. వీటిలో గీతాలున్నాయి. వచన కవిత్వం ఉంది. అనువాదాలున్నాయి. ఉద్యమకారుడు, కవి కలగలసిపోయి దర్శనమిచ్చే కవిత్వం ఇందులో స్పష్టంగా ఉంది.

2. విప్లవసాహిత్యోద్యమం మలిదశలో రాసిన కవిత్వం 'నెలవంక'లో వుంది. మరోమాటలో చెప్పాలంటే విప్లవోద్యమం మలిదశలో రాసిన కవిత్వమిది. ఉద్యమం పోటు నుంచి ఆటులోకి వెళ్ళిన దశ ఇది. "జాగ్రత్త!కామ్రేడ్! జాగ్రత్త!.. పాట జాగ్రత్త! బాటజాగ్రత్త! నడక జాగ్రత్త! నడత జాగ్రత్త!" అని 1984లో రాశారు. ఇదినాటి శివసాగర్ ఆలోచనల్ని ప్రతిఫలిస్తుంది. విప్లవోద్యమంలో అప్రమత్తత, అవలోకనం అవసరాన్ని గుర్తు చేసిన కవిత ఇది. 1970ల నాటి విప్లవోద్యమానికీ, 1984లనాటి విప్లవోద్యమానికీ తేడా ఉంది. అవగాహనలో, ఆచరణలో కొత్త పాఠాలు నేర్చుకుంటున్న దశ అది. ఈ దశలో 1989 వరకు రాసిన కవిత్వం ఇందులో వుంది. వస్తుశిల్పాల్లో నవ్యత ఉంది. విప్లవ కవిత్వంలో మొనాటనీని ఛేదించింది. విప్లవ అంశతో రాస్తూనే వైవిధ్యంతో కూడిన అభివ్యక్తిని సాధించే అవకాశం ఏవిధంగా వుందో చూపింది.

3. ఉద్యమకారునిగా, కవిగా శివసాగర్ సరికొత్త ప్రయాణానికి సూచిక 1994లో రాసిన కవిత 'నడుస్తున్న చరిత్ర' అదేవిధంగా 1996లో రాసిన 'నల్లాటి సూరీడు' పాట. విప్లవ సాహిత్యానికి 'నరుడో భాస్కరుడా' పాట ద్వారా ఒక డైరెక్షన్ ఇచ్చిన శివసాగర్, దళిత సాహిత్యానికి 'నల్లాటి సూరీడు' పాట ద్వారా నూతన మార్గాన్ని నిర్దేశించారు. ఈ కవిత్వం ద్వారా దళిత సౌందర్యశాస్త్రానికి అవసరమైన పునాదులు వేశారు. దళిత ఈస్తటిక్స్ అభివృద్ధికి ప్రాతిపదికని ఏర్పరిచారు.

4. గ్లోబలైజేషన్ నేపథ్యాన న్యూ మిలీనియమ్‌లో అమెరికా ఆధిపత్యంపై సంధించిన అస్త్రం శివసాగర్ కవిత్వం. 'ది మోస్ట్ వాంటెడ్ మ్యాన్ చిక్కడు దొరకడు', 'అల్లాహో అక్బర్!' కవితలు చాలా శక్తిమంతంగా ఉన్నాయి. ఆధిపత్యాన్ని వ్యతిరేకించే కవిత్వంలో ఉండాల్సిన పదును ఏమిటో కొత్త శతాబ్దంలో వచ్చిన కవితలు చెబుతాయి.

ఈ నాలుగు దశలు పరస్పర వ్యతిరిక్తంగా ఉన్నాయేమోనని కొందరికి సందేహాలు రావచ్చు. కానీ అవి సందేహాలేగానీ నిజాలు కావు. ప్రతి దశలోనూ శివసాగర్ చాలా స్పష్టంగా ఉన్నారు. వీటిని ఆయన కవిత్వ ప్రయాణంలో మలుపులుగానే గుర్తించాలి.

తొలిదశలో నన్ను, నా తరాన్నీ బాగా ఉత్తేజితం చేసిన కవితని ఇక్కడ గుర్తు చేస్తాను. అది మైక్రోస్కోపిక్.

"కసితో స్వార్థం శిరస్సు గండ్రగొడ్డలితో
నరకగల్గిన వాడే నేటి హీరో
...... ....... ........
ప్రజను సాయుధం చేస్తున్న రివల్యూషనరీ నేడు కవి"

అన్నారు ఆ కవితలో.

1970 జూలైలో రాసిన కవిత అది. మూడున్నర దశాబ్దాల కిందట రాసిన ఈ కవితకి ఇప్పటికీ ప్రాసంగికత ఉంది. ఇవాళ కొత్తగా కవిత్వం చదివే పాఠకుణ్ణి కూడా ఉత్తేజితం చేసే విశిష్ట కవితా చరణాలవి. అప్పటి సందర్భంలోనే కాదు,



Scanned with CamScanner

ఇవాళ కూడా ప్రజల్ని సాయుధం చేయాల్సిన కర్తవ్యం కవుల మీద వుంది. ఇప్పటికీ ప్రజల్ని ఐడియాలజికల్‌గా, సాంస్కృతికంగా, రాజకీయంగా సాయుధం చేయాల్సి వుంది. అందువల్లనే ప్రజను సాయుధం చేస్తున్న రివల్యూషనరీ నేడు కవి అన్న మాటకి రెలవన్స్ ఉంది. ఈ కారణంగానే శివసాగర్ కవిత్వం ఇవాల్టికీ పఠనీయం ఈ తరానికి సైతం ఉత్ప్రేరకం. 'ఉద్యమం నెలబాలుడు' లో బలమైన ఊహాశక్తితో రాసిన కవితలు మార్క్సియన్ ఈస్తటిక్స్‌కి దగ్గరగా వున్నాయి. ఉద్యమంలో నిమగ్నమైన కవి వాడే డిక్షన్, పదబంధాలు, ఇమేజరీస్‌కి సంబంధించి కొత్త ప్రమాణాల్ని నెలకొల్పాయి.

'ఉరిపాట' అనే కవితలో "నా నెత్తురు/కోనేరులో/నవలోకం/వికసించును / నా మృత్యువు/ సన్నిధిలో /జీవరవళి/ వినిపించును" వంటి చరణాల్లో ఎన్నటికీ వీడని లాలిత్యం ఉంది. రక్తనాళ స్పందనలో కలిసిపోయే సంగీతం వుంది. విప్లవంపైన అవగాహన ఉన్న నాయకుడు శివసాగర్. కవిగా సౌందర్యం విశిష్టత తెలిసిన సృజనశీలి. సౌందర్యం రూప లక్షణం. కవికి వస్తు నిర్దిష్టత ఒక్కటే చాలదు. దానిని సౌందర్యాత్మకంగా వ్యక్తీకరించడం కూడా ప్రధానం. ఏ దశలో కవిత్వం రాసినా ఈ విషయం పట్ల శ్రద్ధాసక్తులు చూపే ధోరణి ఆయనలో ముందు నుంచి వుంది. విప్లవ సాహిత్యోద్యమంలో ఎక్కువమంది ఏం చెప్పాలన్న దానిపైన దృష్టి నిలిపారు. కానీ ఎలా చెప్పాలన్న అంశానికి కూడా అంతే సమాన ప్రాధాన్యమిచ్చారు శివసాగర్. గేయం రాసినా, వచన కవిత రాసినా రూపం ప్రాముఖ్యాన్ని విస్మరించలేదు. రూప లక్షణాలలో ఒకటి సౌందర్యం. కవిత్వసృజనలో సౌందర్యాన్ని సాధించగలిగిన కవి మాత్రమే కాలంతో సంబంధం లేకుండా నిలబడతాడు. అది శివసాగర్ విషయంలో నిరూపితమైంది.

అయితే శివసాగర్ ఈ సౌందర్యాన్ని ఎలా సాధించారు.? కాల్పనికత... కాల్పనికత అంటే కవిగా కలగనే శక్తి. విప్లవ కాల్పనికత తన సౌందర్య దృష్టికి భూమిక. సౌందర్య దృష్టి ఉన్న కవి అడవిలో ఉన్నా, నగరంలో ఉన్నా, జైలులో ఉన్నా తనదైన పద్ధతిలో కవిత్వాన్ని సృజిస్తారు. ఉద్యమకారుడిగా విభిన్న స్థలకాలాల్లో తిరుగాడిన శివసాగర్ కవిత్వంలో ఆ మేరకు వైవిధ్యం ఉంది.

తొలి పుస్తకంలోని "మైక్రోస్కోపిక్, నరుడో! భాస్కరుడా!, ఉద్యమం నెలబాలుడు, ఇందిరిస్టు గారడీ, అమరులు, ఖైదీ గీతం, రెడ్ సిగ్నల్, ఆమె, గంగ



Scanned with CamScanner

దాటెళ్ళకే చెల్లెమ్మా!" వంటి కవితల్లో ఈ వైవిధ్యం విస్తృతిని గమనించవచ్చు. వస్తురూపాల్లో దేనికవే ప్రత్యేకమైన కవితలు ఇవి. ఈతరం పాఠకుల్ని సైతం ఆలోచింపజేసే వస్తు నిర్దిష్టత, శిల్ప సౌందర్యం వీటిలో ఉన్నాయి.

నిర్మాణపరంగా, అభివ్యక్తిపరంగా కూడా ఆయన కవిత్వంలో వైవిధ్యం ఉంది. 'చెల్లీ చెంద్రమ్మ' 'తోటరాముడి పాట' ఎలా పుట్టిందో చెప్పిన విషయాల్ని గమనిస్తే కవిత్వ నిర్మాణం పట్ల శివసాగర్ ఎలాంటి శ్రద్ధ చూపేవారో అర్థమవుతుంది. భాష విషయంలో కూడా ప్రత్యేకశ్రద్ధ కనబరిచారు. ఎక్కడ ఏ పదం సరితూగుతుందో అంచనా వేసి వాడేవారు.

ఈ దశలో ఒక్కో కవిత రాయడానికి ఆయన ఎంతో సమయం తీసుకున్నారు. చెప్పదలుచుకున్న భావం ఒక రూపు ధరించేవరకు ఓపిక పట్టారు. ఆ విషయాల్ని తానే అనేక సందర్భాల్లో వివరించారు. ఇవి ఒకరకంగా కవిత్వ సాధకులకు ఉపయోగపడే పాఠాలనే చెప్పాలి. నిజానికి అలా ఉపకరించాయి కూడా. హెచ్చార్కె, అజ్ఞాతసూరీడు, సాదా, విమల మొదలైన వారి కవిత్వం మీద శివసాగర్ ప్రభావాన్ని గుర్తిస్తే ఈ విషయం అర్థమవుతుంది.

'ఉద్యమం నెలబాలుడు'కి ముందు కాలాన వున్న విప్లవ కవిత్వంలో నినాద ప్రాయ ధోరణి ఎక్కువ. ఆగ్రహానిదే పైచేయి. శివసాగర్ కవితా చరణాలు కూడా నినాదస్థాయికి చేరాయి. కాని వాటిలో కవిత్వాంశ అధికం. ఈ దశలో శివసాగర్ అభివ్యక్తిలో, భాషలో, నిర్మాణంలో అంతకుముందు లేని భిన్నత్వాన్ని సాధించారు. ఈ క్రమంలో ఆయన కవిత్వానికి ఒక నిసర్గ సౌందర్యం ఒన గూడింది. ప్రకృతికి దగ్గరగా జీవించడం వల్లనే ఇది సాధ్యమైంది. అజ్ఞాతంలో, అడవిలో, అడవికి దగ్గరి పల్లెలలో జీవించడం ఇందుకు దోహదం చేసి వుంటుంది. కనుకనే ప్రకృతికి సంబంధించిన అనేకానేక అంశాలు కవిత్వంలోకి తెచ్చారు. ప్రకృతికి దగ్గరగా ఉండేవారిలో నిజాయితీ ఉంటుంది. అది ఈ కవిత్వానికి మేలిమి అంశమైంది. ఈ దశలో గేయాలు రాశారు. వచన కవిత్వమూ రాశారు. ఎక్కడ ఎప్పుడు ఏది అవసరమో గుర్తించి అందుకు తగ్గ ప్రక్రియని ఎంచుకున్నారు. అప్పుడు ఇప్పుడు శివసాగర్ ఈ రెండూ రాస్తూనే వున్నారు.

***



Scanned with CamScanner

విప్లవ కవిత్వంలో సున్నితమైన పార్శ్వాలకీ, లాలిత్యానికీ, పదునైన వ్యంగ్యానికీ సరైన వ్యక్తీకరణ 'నెలవంక'. తనని తాను ఎప్పటికప్పుడు సానబెట్టుకునే లక్షణం శివసాగర్‌లో వుంది. అందుకు ఉదాహరణగా నిలిచే కవిత్వం ఇందులో ఉంది.

"విత్తనం చనిపోతూ
పంటను వాగ్దానం చేసింది."

..... ...... .......

"పక్షులు చెట్లకొమ్మలకు సంగీతాన్ని అలంకరించే వేళ
శిశిరంలో రాలిన ఆకులు జీవిత సత్యాల్ని విప్పిచెప్పే వేళ
తల్లి చనుబాలు నా గీతాలపై ప్రవహించే వేళ
తిరిగి వస్తాను
తిరిగి లేస్తాను
నా కోసం ఎదురు చూడు
నా కోసం వేచిచూడు"

వంటి చరణాల్లో విప్లవ కవులు కొత్త ప్రతీకల ద్వారా తమ కవితాలక్ష్యాన్ని ఎలా సాధించవచ్చో చూపారు. సున్నితమైన అంశాల్ని ప్రతీకలుగా వాడుకుంటూ కవిత్వాన్ని సృజించే రీతి పాఠకుణ్ని ఆకర్షిస్తుంది. అతడి భావనా పరంపరని విస్తృతం చేస్తుంది. ఈ కారణంగానే తరాలు మారినా ఆయన కవిత్వ ప్రతీకలకి, పదజాలానికీ వార్ధక్యం రాలేదు. అవి ఇప్పటికీ యవ్వన తేజంలోనే కొత్త వెలుగుని ప్రసాదిస్తాయి.

'నెలవంక' కవితలో చైతన్య స్రవంతి టెక్నిక్ తీసుకున్నారు. కావాలనే నర్మగర్భంగా రాస్తున్నట్టు అనిపిస్తుంది. శివసాగర్ అభిమానించిన విప్లవపార్టీలో ప్రజల రాజకీయ సమీకరణ లేదని, పటిష్టమైన విప్లవపార్టీ నిర్మాణం జరగాలని, ప్రజా సంఘాలు బలోపేతం కావాలని సంకేతాల ద్వారా తెలియజేశారు. ఉదాహరణకు 'ఎర్రజీను కప్పుకున్న బలిష్టమైన గుర్రం' శక్తివంతమైన పార్టీ నిర్మాణానికి చిహ్నం. అలాగే విప్లవపార్టీ మీద విమర్శ 'డాక్టర్ కామ్రేడ్'లో కనిపిస్తుంది. కవిత్వంలో వ్యంగ్యాన్ని ఆశ్రయించే కవులు ఎందరో వున్నారు ఇవాళ.

కానీ తొలినుంచి వ్యంగాన్ని వాడుకోవటంలో నేర్పునీ, మెళకువల్నీ చూపిన కవి శివసాగర్. "కుట్రదారు" వాంగ్మూలం, ఇందిరిస్టు గారడీ, కంసుని కంప్యూటర్, రెడ్ సిగ్నల్" వంటి కవితల్లో వ్యంగ్యాన్ని వాడుకున్న తీరు 'నెలవంక' లో విరాట్ రూపాన్ని సంతరించుకుంది. ఒకానొక సామాజిక స్థితిలో ఒక వాస్తవాన్ని చెప్పడానికి వ్యంగ్యాన్ని ఆశ్రయించడం కవికి అనివార్యమవుతుంది. అలాంటి స్థితిలోనే 'నెలవంక'లో వ్యంగ్యం చోటుచేసుకుంది. ఇక్కడ వ్యంగ్యం వేరు, చమత్కారం వేరని కూడా గమనించాలి. చమత్కారంలో హాస్యం వుంటుంది. అది నవ్వు తెప్పిస్తుంది. వ్యంగ్యంలో నిరసన వుంటుంది. విషాదాన్ని స్ఫురింపజేస్తుంది. అందువల్లనే శివసాగర్ కవిత్వంలో వ్యంగ్యం ఉందే తప్ప చమత్కారం లేదని గమనించాలి. 'విదూషకుని ప్రేమలేఖ' ఆయన కవిత్వంలో వ్యంగ్యానికి సిసలైన ఉదాహరణ. 'డామిట్! గురజాడా!'లోనూ కటువైన సామాజిక వాస్తవాల్ని చెప్పడానికి వ్యంగాన్ని ఆశ్రయించారు. 'డామిట్! గురజాడా!'- ఇది శివసాగర్ సదసత్సంశయం. టైమ్ అండ్ స్పేస్‌ని ఈ కవితలో ఉటంకించారు. తత్వచింతనని కవిత్వీకరించేందుకు 'సదసత్సంశయం' కవితలో శ్రీశ్రీ చేసిన ప్రయత్నాన్ని శివసాగర్ కొనసాగించినట్టుగా కనిపిస్తోంది. శ్రీశ్రీ టేకాఫ్ చేసి ఆగిపోయిన చోట కొనసాగించేందుకు శివసాగర్ ప్రయత్నించినట్టుగా తోస్తోంది. గోథే అనుసరించిన ప్రాథమిక టెక్నిక్‌ను తీసుకున్నారు. అప్పటికే అతను రాసిన 'ఫౌస్ట్' ఆనాడు ప్రజల్లో ప్రచారంలో ఉన్న జానపద కథ. ఈ కథని అభివృద్ధి చేసే క్రమాన తాత్విక దృక్పథాన్ని కథలో ఇమిడ్చారు. జాగ్రత్తగా పరిశీలిస్తే గతితార్కిక భౌతికవాద సారాంశం 'డామిట్!గురజాడా!' లో నిబిడీకృతమై ఉందని అర్థమవుతుంది.

కవిత్వంలో ఒక సత్యాన్ని చెప్పడానికి భాషని యధాతథంగా ఉపయోగిస్తే వాచ్యంగా మారిపోయే ప్రమాదం ఉంది. అలాంటి పరిస్థితులలో తను ఉద్దేశించిన భావాన్ని ప్రతిఫలించడానికి భిన్నమైరీతిలో భాషని ప్రయోగిస్తాడు కవి. అందుకు అనువుగా కొత్త ప్రతీకల్ని, ఇమేజరీని ఆశ్రయిస్తాడు. శివసాగర్ కూడా ఇదే పని చేశారు. ఉద్యమం నెలబాలుడి దశలోని కవిత్వానికి నెలవంకలోని కవిత్వానికి మధ్య ఎంతో వైవిధ్యం వుంది. విప్లవ కవిత్వానికి సంబంధించి వస్తువులోనూ, రూపంలోనూ గుణాత్మకమైన పరిణామానికి తార్కాణంగా నిలిచే కవిత్వం నెలవంకలో ఉంది. "అమ్మా నన్ను కన్నందుకు/విప్లవాభి వందనాలు/పక్షుల రాగాల

నడుమ గరికపూల పాన్పుమీద/అమ్మా! నన్ను కన్నందుకు విప్లవాభి వందనాలు' వంటి చరణాల్లో ఎప్పటికీ వాడిపోని తాజాదనం ఉంది. ఈ విధంగా మొత్తం విప్లవ కవిత్వంలో ఇతర కవులకి భిన్నంగా ఒక సరళత్వాన్ని శివసాగర్ సాధించారు. కనుకనే ఈ కవిత్వంలో తొలి యవ్వన పరిమళాల సొబగు అలానే నిలిచిపోయింది.

1980 తర్వాత విప్లవోద్యమం అన్ని రంగాల్ని తాకాలన్న సత్యమూర్తి ప్రతిపాదనను అంగీకరించిన శివసాగర్, విప్లవ సాహిత్యం కూడా అన్ని రంగాల్ని స్పృశించాలన్న లక్ష్యంతో 'నెలవంక' రాశారు. అప్పట్లో విరసం ప్రణాళికలో అన్ని అంశాల్ని కవిత్వీకరించాలన్న ప్రతిపాదన ఉంది. ఉదాహరణకు అందులోని ఇతర దేశాల ఉద్యమాల్ని బలపరచాలన్న మాటకి అనుగుణంగా 'నేను జాఫ్నాలో చనిపోయాను, జీవితం ఒక్కటి- జైళ్ళు అనేకం" కవితలు రాశారు. ఈవిధంగా 'నెలవంక' విప్లవ కవిత్వంలో విలక్షణపాయగా నిలిచిపోతుంది.

***

ఈ రెండు దశల అనంతరం శివసాగర్ కవిత్వంలో దళిత చైతన్యం పరిఢవిల్లింది. అందుకని అంతకుముందు దశల్లో రాసిన వస్తువుకి ప్రాసంగికత లేదని చెప్పడానికి వీల్లేదు. ఎందుకంటే మౌలికంగా మన సమాజంలో పెనుమార్పులు చోటుచేసుకోలేదు. భూమి మీద ఆధారపడిన వారి సంఖ్య తగ్గిపోలేదు. వ్యవసాయా ధారిత ఆర్థికవ్యవస్థలో మార్పులు రాకపోగా మార్కెట్ విస్తరణతో కులవృత్తులు దెబ్బతిన్నాయి. వ్యవసాయమూ లేక కులవృత్తిని నమ్ముకోనూ లేక రెంటికీ చెడ్డ రేవడిలా తయారయిన పరిస్థితుల్లో గ్రామీణ ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు. 1980లలో తలెత్తిన అస్తిత్వవాద ఉద్యమాలు కూడా ఈ పరిస్థితుల్నించి బయట పడటానికి ఎలాంటి దిశానిర్దేశం చేయలేకపోయాయి. వాటికి ఉన్న పరిమితులే అలాంటివని గ్రహించాలి. అందువల్లనే శివసాగర్ రాసిన విప్లవ కవిత్వం నిర్వహించాల్ని పాత్ర ఇంకా మిగిలే వుందని చెప్పాలి. అయితే విప్లవోద్యమం ఎజెండాలో లేని అంశాల్ని అస్తిత్వవాద ఉద్యమాలు చర్చకు పెట్టాయి. ముఖ్యగా భారతీయ సమాజంలో కులం పాత్రని పట్టించుకోకపోవడాన్ని ప్రశ్నించాయి. ఈ నేపథ్యమే దళిత చైతన్యానికి పునాది అయ్యింది.

దళిత చైతన్యం పాదుకోకముందు శివసాగర్ కవిత్వంలో కుల ప్రస్తావనలు లేవని చెప్పలేం. ఉద్యమం నెలబాలుడు పుస్తకంలోని 'జేగంటలు' కవితలో కుల ప్రస్తావనలున్నాయి. అలాగే తోట రాముడి పాటలో గొల్లోళ్ల సిన్నమ్మ పాలు తేవడం, కురమోడు, గోండోడు గటక తాపడం, మన్నెపు మావయ్య పసరు పూయడంలాంటి పదప్రయోగాలలో కులప్రస్తావన వుంది. కాస్త జాగ్రత్తగా పరిశీలిస్తే 'చెల్లీ చెంద్రమ్మ' కూడా మాల అమ్మాయి. విప్లవోద్యమ నేపథ్యంలోంచి సమాజంలోని కులవ్యవస్థను చూసే ప్రయత్నమిది. నెలవంకలో 'డామిట్! గురజాడా!' కవితలో మనుధర్మంపై నిరసన ఉంది. 'నాకోసం ఎదురుచూడు'లో "మట్టివాసన నుండి, అట్టడుగు నుండి/ తిరిగి వస్తాను/తిరిగి లేస్తాను"అన్న కవితలోనే తర్వాతి కాలంలో తన ప్రయాణపు తీరును శివసాగర్ సూచించారు. ఈ క్రమాన 1990లలో స్పష్టమైన దళిత దృక్పథంతో రాసిన కవిత్వం ఇందుకు పూర్తిగా భిన్నమైంది.

ఇదే సందర్భాన విప్లవ కవిగా, దళిత కవిగా శివసాగర్ ప్రయాణంలో వైరుధ్యం లేదా అనే ప్రశ్న రావచ్చు. విప్లవోద్యమాన్ని, దళిత ఉద్యమాన్ని రెండు శిబిరాలుగా పరిగణించి, వాటి మధ్యన వైరుధ్యం ఉందనుకున్నప్పుడే ఈప్రశ్న తలెత్తుతుంది. కానీ విప్లవోద్యమం విస్మరించిన కొన్ని ప్రశ్నల్నీ, అంశాల్నీ ముందుకు తెచ్చి దాని కర్తవ్యాల్ని అస్తిత్వవాద ఉద్యమాలు గుర్తు చేశాయని భావిస్తే ఈ పేచీ ఉండదు. ఈ రకంగా చూసినప్పుడు శివసాగర్ రాసిన విప్లవ కవిత్వానికీ, దళిత కవిత్వానికీ మధ్యన వైరుధ్యం కనిపించదు. విప్లవ కవిత్వం నుంచి దళిత కవిత్వం వైపుగా ఆయన సాగించిన ప్రయాణం ఒక మలుపు మాత్రమే. అంతేగాక శివసాగర్ కేవలం దళిత కవి కాదు, ఆయన విప్లవ దళిత కవి, దళిత విప్లవ కవి. దళిత కవి రాసిన విప్లవ కవిత్వం ఎలా ఉంటుందో చెప్పడానికి ఆయన కవిత్వం ఒక ఉదాహరణ. దళిత కవిత్వం రాసే రోజుల్లోనూ మౌలికంగా కవిత్వం పట్ల ఆయన అభిప్రాయాలలో మార్పు రాలేదు. అందుకే కవిత్వానికి సౌందర్యం ముఖ్యమనే అంశంతో రాజీ పడలేదు. ఈ క్రమంలో రాసిన గీతాలలో, కవితల్లో దళిత ఈస్తటిక్స్ కనిపిస్తాయి. దళిత కవిత్వమంటే కేవలం ఆగ్రహ వ్యక్తీకరణగా భావించేవారికి కవిత్వంలో దళిత సౌందర్యం ఎలా ఉంటుందో చూపారు. 'నల్లాటి సూరీడు' పాట ఇందుకు చక్కని ఉదాహరణ.



Scanned with CamScanner

"సిక్కోలు కొండల్లో సీమలబారు సూరీడు
గోదారి వరదలకు ఎదురీదే సూరీడు

తెగిపడ్డ శంబూకుని శిరస్సులాంటి సూరీడు
ఏకలవ్యుని తెగిన బొటనవేలు సూరీడు"

అన్నకవితా పాదాలు శివసాగర్ దళిత దృక్పథంలోని విశాలత్వాన్ని సూచిస్తాయి. సిక్కోలు కొండల ప్రస్తావనతోనే దళిత విముక్తి మార్గం ఏమిటో చెప్పకనే చెప్పినట్టయింది. అందువల్ల ఇప్పటికీ శివసాగర్ దళిత కవిత్వానికి ఎంత ప్రాధాన్యముందో విప్లవ కవిత్వానికీ అంతే ప్రాధాన్యముందని గ్రహించాలి. శైలీ శిల్పాల రీత్యా 'నల్లాటి సూరీడు' పాట ఎంతో విశిష్టమైంది. తాత్వికంగానూ, రాజకీయంగానూ దళిత ఉద్యమం అందుకోవాల్సిన శిఖరాగ్రస్థాయిని ఈ పాటలో శివసాగర్ సూచించారు. అందుకోలేకపోయిందనేది ఇప్పుడు కనిపించే వాస్తవం. కానీ ఎప్పటికయినా ఆ స్థాయిని అందుకోవడం దళిత సాహిత్య ఉద్యమానికి అనివార్యమైన కర్తవ్యం. నల్లాటి సూరీడు పాట కన్నా ముందు 'నడుస్తున్న చరిత్ర' కవిత రాశారు. ఇది శివసాగర్ వ్యక్తీకరణలో వైవిధ్యానికి సూచిక. 'మండుతోన్న మాదిగడప్పు' కూడా మరింత సాంద్రతతో వ్యక్తమైన కవిత. డిక్షన్‌లో, ఇమేజరీలో, అభివ్యక్తిలో దళిత కవిత్వం తనదైన మార్గాన్ని రూపొందించుకోడానికి అవసరమైన ఈస్తటిక్స్ ని శివసాగర్ అభివృద్ధి పరిచారు. మండే మాదిగ డప్పులా ఉదయిస్తోన్న సూర్యుడు, చిర్రా చిటికెన పుల్లా, లందెలు, వరికీళ్ళు, దరువు, కత్తీ, ఆరె వంటి పదాలు, ప్రతీకలు కొత్త అభివ్యక్తికి తోడ్పడాయి. దళిత జీవితంలోని విభిన్న అంశాల్ని కవితామయం చేయడమే దళిత ఈస్తటిక్స్. దీనికి పునాదులేసిన శివసాగర్ ప్రభావం కొందరు దళిత కవులపై ఉంది.

"పిచ్చివాడి పాదముద్ర, కొడుకా ఏసోబు" దళిత సౌందర్యశాస్త్రం విశిష్టతకి ఆనవాళ్ళుగా మిగిలిపోయే కవితలు. కంచికచర్ల కోటేశు ఉదంతాన్ని స్ఫురింపజేసే కవిత పిచ్చివాడి పాదముద్ర. కార్గిల్ యుద్ధం నేపథ్యంలో రాసిన కవిత 'కొడుకా ఏసోబు' (ఈ కవిత దొరకనందున సంకలనంలో చేర్చలేదు.) మాలవాడయిన ఏసోబు బతికుండగా ఈసడించి గ్రామంలోంచి వెళ్ళగొట్టిన అగ్రకులాలవారు, అతడు యుద్ధంలో చనిపోయి మాలవాడకు శవంగా తిరిగి వస్తుండగా పూలమాలలు

వేసి స్వాగతం పలుకుతారు. ఇది అగ్రకులాల వారి హిపోక్రసీని, వర్తమాన సమాజంలో దళితుల స్థితిని తెలియజెబుతోంది. వర్తమానచరిత్రని, దళిత పోరాటాల చరిత్రను, దళితుల చారిత్రక కర్తవ్యాన్ని సమగ్రంగా అవగాహన చేసుకుంటే తప్ప సిసలైన దళిత కవిత్వం రాయలేరు. కేవలం అవగాహన ఉండగానే సరిపోదు. తమకు అందుబాటులో ఉన్న భాషా సామాగ్రితో కవిత్వానికి కొత్త సొగసుని తీసుకురావడ మెలానో కూడా తెలియాలి. వీటిని శివసాగర్ కవిత్వం నుంచి దళిత కవులు నేర్చుకోవాలి. ముఖ్యంగా కవిత్వంలో దళిత సౌందర్యాన్ని ఆవిష్కరించడమెలానో గ్రహించాలి. ఈ దిశగా తగిన పరిణతిని సాధించిన ఒకరిద్దరు కవులు లేకపోలేదు. కానీ ఎక్కువమంది కవులు ఆగ్రహావేశాల వ్యక్తీకరణకే పరిమితం కావడంతో దళిత కవిత్వం విప్లవ కవిత్వంలానే మొనాటనీకి లోనైంది. అయినప్పటికీ దళిత సౌందర్య శాస్త్రంపై దృష్టి సారిస్తే ముందు వచ్చే దళిత కవిత్వం కొత్తరూపును ధరించడం అసాధ్యం కాదు. ఇందుకు ఎప్పటికీ ప్రేరణగా నిలుస్తుంది. శివసాగర్ కవిత్వం. ఇక్కడే నామాడి శ్రీధర్ కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన మాటలు గుర్తు చేస్తాను:

"చారిత్రక పురోగమన క్రమంలో దళితుడు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడో తెలియాలి. అతని చారిత్రిక పాత్ర ఏమిటో తెలియాలి. అతని మిత్రులెవరో, శత్రువులెవరో కూడా తెలియాలి. ఈ నేపథ్యంలో మార్క్స్ ప్రతిపాదించిన గతి తార్కిక చారిత్రిక భౌతికవాద దృక్పథాన్ని, అంబేద్కర్ రచించిన కుల నిర్మూలనా ఉద్యమాన్ని అవగాహన చేసుకోవాలి. బుద్ధ ధర్మాన్ని సాంస్కృతిక విప్లవంగా అర్థం చేసుకోవాలి."

ఇది శివసాగర్ అవగాహనా విస్తృతిని తెలియజేస్తోంది. విప్లవ కవిత్వ దశ నుంచి ముందుకు సాగించిన ప్రయాణంలో మరో దశని చేరుకున్నారని అర్థం చేసుకోవచ్చు. అంతే తప్ప తాను అందుకుముందు రాసిన విప్లవ కవిత్వంతో నెగేట్ కావడం కనిపించదు. దీనిని దృష్టిలో ఉంచుకుంటే శివసాగర్ కవిత్వంలో తొంభైల్లో నెలకొన్న దశ ఏమిటో బోధపడుతుంది.

***

ఇరవయ్యో ఒకటో శతాబ్దంలో గ్లోబలైజేషన్ పెను ప్రమాదకారిగా



Scanned with CamScanner

పరిణామించింది. దీన్ని కూడా శివసాగర్ సరిగానే గుర్తించారు. స్త్రీలయినా, దళితులయినా, మైనారిటీలయినా గ్లోబలైజేషన్‌ని నిరసించడం తప్పనిసరి కర్తవ్యం. తమ తమ అస్తిత్వాల్ని కాపాడుకుంటూనే గ్లోబలైజేషన్‌ని ఎదుర్కోవడం అవసరం. గ్లోబలైజేషన్ వ్యతిరేక పోరాటం అంటే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం. ఈదశలో పోరాడేవారు కమ్యూనిస్టులే కానక్కర్లేదు. ఒక దశలో కమ్యూనిస్టు వ్యతిరేకులు కూడా అయి వుండొచ్చు. కానీ ప్రస్తుత దశలో మానవాళికి శత్రువుగా మారిన అమెరికాపై సమరం జరిపేవాడు ఎవరయినా హీరోనే. సాహసికుడే. వీరాధివీరుడే. అందుకే 11 సెప్టెంబర్ 2001 సంఘన తర్వాత బిన్ లాడెన్‌ని సమర్థిస్తూ "చిక్కడు దొరకడు" కవిత రాశారు.

అతడు గ్లోబల్ ఉగ్రవాది
పౌర విమానాలను యుద్ధ విమానాలుగా
మార్చిన మహామాంత్రికుడు
అతడు అల్-ఖైదా
ఇంతిపధా
అతడు జీహద్‌లో షాహీద్
........
అతడి పేరు చిక్కడు దొరకడు" అన్నారు.

గ్లోబల్ ఉగ్రవాది అనడంలోనే కొత్తదనం కనిపిస్తుంది. అమెరికానే పెద్ద టెర్రరిస్టుగా వ్యవహరిస్తూ ఇతరుల్ని టెర్రరిస్టులుగా నిందించడంలోని ఔచిత్యాన్ని ప్రశ్నించిన కవిత ఇది. అమెరికన్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించిన వీరుడు ఎవరయితేనేం అతణ్ణి స్వాగతించడం అవసరమన్న భావం ఈ కవితలో ఉంది.

'అల్లా హో అక్బర్ !' కవితలోనూ ఇదే అంశం వుంది. "ఇరాక్ ఇసుక రేణువుల్లో / అల్లాహో అక్బర్ / ఒక విలాపగీతం / అల్లాహో అక్బర్ / ఒక రణన్నినాదం / అల్లాహో అక్బర్ / ఒక సంకుల సమరం / అల్లాహో అక్బర్ / ఒక గ్లోబల్ ఖడ్గం" అన్న చరణాల్లో ముస్లింల పోరాటాన్ని స్వాతంత్ర్యేచ్ఛని వ్యక్తం చేస్తున్నారు. వారి పోరాటానికి సంబద్ధత ఉందని చెబుతున్నారు. 1980 లో సోవియట్ సోషల్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అఫ్ఘన్ ప్రజలు పోరాడుతున్నప్పుడు

రాయాలనుకున్న 'అల్లాహో అక్బర్'! కవితని ఇరవై ఏళ్ళ తర్వాత రాశారు. అమెరికా మీద అఫ్ఘన్ ప్రజల పోరాట సమయంలో ఈ కవిత రాశారు. అమెరికా సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడేవారిని టెర్రరిస్టులని ముద్ర వేయడం అమెరికాకి అలవాటేనని ఒక సందర్భంలో ఫైడల్ కాస్ట్రో చెప్పిన మాట గమనార్హం. కనుకనే బిన్‌లాడెన్ పోరాటాన్ని సమర్థిస్తూ శివసాగర్ ఆ కవిత రాశారు. అంతేగాక లెనిన్ కాలంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న అఫ్ఘన్ సుల్తానుల్ని గుర్తించి సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులుగా పరిగణించిన వైనం మరిచిపోరాదు.

'సద్దాంకు ప్రేమలేఖ' కవిత రాజకీయంగా కొందరిని విస్మయానికి లోను చేసింది. కమ్యూనిస్టుల్ని వ్యతిరేకించిన సద్దాంని ఎలా బలపరుస్తామన్నవాళ్ళు కూడా ఉన్నారు. కానీ ప్రపంచ పోలీసు అనుకునే అమెరికాకి ఎదురు నిలిచి పోరాడటమే సద్దాం గొప్పతనం. కనుకనే "ఇరాక్ ఇసుక రేణువుల్ని / ప్రేమించే నీ ప్రేమను / ప్రేమిస్తున్నాను" అని శివసాగర్ రాశారు. ఇరాక్ ప్రజలకి అండగా ప్రపంచ ప్రజలు నిలవాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. గ్లోబలైజేషన్‌ని వ్యతిరేకించడమంటే అమెరికా యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకించడంగా భావించాలి. ఈ అవగాహనతోనే ఆ కవిత శివసాగర్ రాశారు. ఈ కవిత్వంలోనూ సౌందర్యదృష్టిని విస్మరించలేదు. ఉద్వేగభరితమైన చరణాలు 'సద్దాంకు ప్రేమలేఖ' లో ఉన్నాయి.

'ఖబడ్దార్' అనే గీతంలో "భూగోళం నలుమూలల / శాంతి సమర సంగీతం / గుండె గుండెలో మండే / మానవ జీవనగానం / గ్లోబల్ మానవహారం / ఉప్పొంగే సముద్రమై నిన్ను చుట్టుముట్టి దహిస్తుంది" అన్న చరణాలు శివసాగర్ కవిత్వ జలపాత ఉధృతిని సూచిస్తాయి. నిజమే! ఆయన కవిత్వానికి వృద్ధాప్యం లేదు. శరీరానికే తప్ప శివసాగర్ కవితా హృదయానికి వార్ధక్యం లేదు. యవ్వనంలో ఉండే సౌందర్య దృష్టి దూకుడు, ఆవేశం, ఉద్వేగం అన్నీ ఈ కవిత్వంలో ఉన్నాయి. వస్తువు ఏదైనా ఈ లక్షణాల సమ్మిశ్రమంతో కవిత్వం విలక్షణమైన రూపు దాలుస్తుంది. నిరంతరం నిండైన ఆత్మవిశ్వాసం తన కవిత్వంలో దాగుంది. 1972 నవంబర్ లో 'జనం ఊపిరితో... ' శీర్షికన రాసిన కవితలో "నీవు నరికిన నా శిరస్సును / ప్రజలు మళ్ళీ నాకిస్తారు / నీవు పెరికిన నా కనుగుడ్లను / కాలం కన్నులుగా పొదుగుతారు / నీవు ముక్కలుగా నరికిన నావేళ్ళతో / ప్రజలు శ్రామిక జన మహా కావ్యాన్ని రాయిస్తారు." అన్నారు. మళ్ళీ ముప్పయ్యేళ్ళ అనంతరం

రాసిన కవితలోనూ ఇదే పోరాటపటిమ, ఆత్మవిశ్వాసం వున్నాయి. 2003 నవంబర్‌లో 'నేను' శీర్షికను రాసిన కవితలో "నేను /11/9న వినిపించని నిశ్శబ్ద క్షణాన్ని / అమెరికాను / నిలువెత్తు ముంచిన / హారికేన్ ఇసాబెల్లాను / కాంకూన్ సముద్రతీరంలో / పోటెక్కిన ప్రతికూల పవనాన్ని /....../ రణరంగంలో పోరాడే / లక్షలాది సైనికుల్లో / నేనొక సైనికుణ్ణి / సైనికుణ్ణి నేనే / రణ రంగాన్ని నేనే!" అంటారు.

పోరాటంపైన, పోరాట విజయాలపైన ఆయనకి ఉన్న అచంచల విశ్వాసానికి తార్కాణంగా నిలిచిపోతాయి ఈ కవితలు. నిర్బంధాలెన్ని ఎదురైనా అంతిమంగా శత్రువు పరాజయం తప్పదన్న సత్యాన్ని ఈ కవితలు వ్యక్తం చేశాయి.

కవిగా, ఉద్యమకారునిగా శివసాగర్ ప్రయాణం చాలా విస్తృతమైంది. ఆటుపోటులు ఎన్నో ఎదుర్కొన్నారు. విమర్శలు ఎన్నో ఎదుర్కొన్నారు. కానీ ఎప్పుడూ నిజాయితీగా ఉన్నారు. మనిషిపై నిండైన విశ్వాసాన్ని చూపారు. అందుకే 'అల్లాహో అక్బర్'! అనే కవితలో "చిరంజీవి మానవుడే / యుగాల మధ్యవారధి / చిరంజీవి మానవుడే / చరిత్ర రథసారధి" అని రాయగలిగారు. సుదీర్ఘ జీవితానుభవం, అధ్యయనం, పోరాటంలో వేలాది మందితో చేసిన కరచాలనాలు, హృదయ చాలనాలు ఈ ఆత్మ విశ్వాసం, నిజాయితీలకి పునాదిగా నిలిచాయి. నిజాయితీ లేకుండా జీవితంలో ఏమీ సాధించలేరు - మరీ ముఖ్యంగా విప్లవోద్యమంలో, విప్లవ సాహిత్యోద్యమంలో. అంతేగాక కవిత్వంలో ఎప్పుడూ వైవిధ్యాన్ని చూపడానికి ప్రయత్నించారు. ఏ కవిత కూడా మరో దానికి ఎక్స్‌టెన్షన్‌గానో, అనుకరణగానో ఉండదు. ప్రతి కవితా స్వయం ప్రతిపత్తితో వ్యక్తమైంది. ప్రతి దశలోనూ ఒక కవిత నుంచి మరో కవితను భిన్నంగా రాయడానికి ప్రయత్నించారు. ఈ మొత్తం కవిత్వాన్ని ఒక్కచోట చేర్చి చదివినప్పుడు ఆ వైవిధ్యం చాలా స్పష్టంగా కనిపిస్తుంది.

ఉద్యమంలో నిబద్ధుడై, నిమగ్నుడై ఇంతటి ప్రతిభని సంతరించుకోవడం సామాన్యమైన విషయం కాదు. కనుకనే ఆయన కవిత్వం తెలుగులో అనుపమాన స్థాయిని సాధించి ఎందరినో ప్రభావితం చేసింది. మరెందరికో స్ఫూర్తిగా నిలిచింది.



Scanned with CamScanner

"జీవితానికీ మరణానికీ మధ్య
నన్ను 'హల్లో' అని పలకరించే
సరిహద్దురేఖపై పసిపాపలాంటి వృద్ధాప్యంలో
నిబ్బరంగా నిలబడి
చిరుగాలి సితారా సంగీతాన్ని
పలికించే వేళ, పలవరించే వేళ
జీవితమా! నా యవ్వనాన్ని తిరిగి నాకివ్వు!"

అంటూ పోరాడుతున్న శివసాగర్ నిజానికి తెలుగు కవిత్వంలో నిత్య యవ్వనుడు. కవిత్వమంటే యవ్వనకాలపు వ్యవహారం కాదు, నిత్యం, నిరంతరం ఉద్వేగభరితమైన యవ్వనంతో భాసించడం. యవ్వనమంటే అక్షరాలకి రక్తాన్నిచ్చి, పదాలకి ఉద్వేగాన్నిచ్చి, వాక్యాలకి సాహసాన్నిచ్చి శత్రువుపై దాడికి పురిగొల్పడం. ఇదిగో ఇలాంటి యవ్వనమే శివసాగర్ కవిత్వంలో ఇవాల్టికీ కనిపిస్తోంది. మరి కవిగా, పాఠకునిగా యవ్వనాన్ని ఆవాహన చేయాలనుకుంటే శివసాగరుని కవిత్వంలో దుముకండి...... ఈదులాడండి, ఆలస్యం చేయకండి ఇదే అదను!

20 జూలై 2004

\- గుడిపాటి

# నడుస్తున్న చరిత్ర

శంభూకుడు పెదాల మీద చిరునవ్వుతో
రాముణ్ణి వధిస్తున్నాడు.
ఏకలవ్యుడు ద్రోణుని బొటన వేలును
గొడ్డలితో నరుకుతున్నాడు
బలి తన చిరుపాదాలతో వామనుణ్ణి
పాతాళానికి తొక్కేస్తున్నాడు

మనువు కళ్ళలో సూదులు గుచ్చుకొని
నాలిక తెగ్గోసుకుని
చెవిలో సీసం పోసుకుని
శ్మశానంలో దొర్లుతున్నాడు

కాలం కసాయి కత్తి మీద నిలబడి
గర్జిస్తున్న ఛండాలుడు
ఆది శంకరుని పై నాలుగు వేట కుక్కల్ని
ఉసిగొల్పుతున్నాడు

ఓహో..!
ఇప్పుడు నడుస్తున్న చరిత్ర
పరమ ఛండాల చరిత్ర

(14-08-1994 దళిత మానిఫెస్టో)

("ఉద్యమంనెలబాలుడు" కొనసాగింపే 'నడుస్తున్న చరిత్ర' ఇది కేవలం దళిత కవిత్వంకాదు, విప్లవ దళిత కవిత్వం, దళిత విప్లవ కవిత్వం.

దళిత సాహిత్యాన్ని కేవలం ఇంద్రియ జ్ఞానానికి కట్టుబడి దళిత సమస్యను చారిత్రక, రాజకీయ, తాత్విక దృక్పథం నుండి వీక్షించకపోవడం వల్ల అది సంక్షోభంలో పడిందని నా అభిప్రాయం. ఈ అభిప్రాయం విప్లవ సాహిత్యానికి, స్త్రీవాద సాహిత్యానికి కూడా అన్వయించాలి. బ్రాహ్మణవాదంలో ఛండాలుడు పరమ హీన చరిత్రకు సంకేతం. దళిత వాదంలో చండాలుడు తిరుగుబాటుకు సంకేతం. ఛండాల చరిత్ర తిరుగుబాట చరిత్ర)



Scanned with CamScanner

# మండుతోన్న మాదిగడప్పు

మండే మాదిగడప్పులా
ఉదయిస్తోన్న సూరీడుపై
చిర్రా, చిటికెన పుల్లా తీసుకుని
తొలకరి పాటకు దరువేస్తున్నాను.

చెప్పులు పారేసుకుని
నెత్తుటి మడుగు దాటుతోన్న కాలానికి
కత్తీ, ఆరె తీసుకుని
కన్నీళ్ళతో చెప్పులు కుడుతున్నాను

ఎద్దుకొమ్ముల్లో మిగ్ పాపను
మునివేళ్ళతో ముద్దాడుతున్నాను
పంజరాల చీకటిచరిత్రను
లందెల్లో బంధిస్తున్నాను.

వరి కిళ్ళు తిని
మండే మాదిగడప్పులా
ఉదయిస్తోన్న సూరీడుపై
చిర్రా, చిటికెన పుల్లా తీసుకుని
చినుకుల్లో చిందేస్తున్నాను.

(దళిత సౌందర్య శాస్త్రాన్ని చెప్పాలన్న ప్రయత్నమే మండుతోన్న మాదిగడప్పు)

మిగ్ పాప : తెల్లగా కొవ్వులాగా వుండే దీనిని ఎద్దుకొమ్ములో భద్రపరిచి ఆరెను పదునుకోసం దానిలోగుచ్చి తీసి కుడతారు

నరికేల్లు : దళితులు తినే ఆహారం. ఎద్దుమాంసాన్ని సన్నటి ముక్కలుగా కోసి ఉప్పు కారంతో కలిపి ఎండవేసి కాల్చుకు తినే దళిత ఆహారం

శ్రీశ్రీ ఆకాశపు దారులలో
హడావుడిగా వెళ్లిపోయే
జగన్నాథ రథచక్రాల్
భూకంపం పుట్టిస్తా
భూమార్గం పట్టిస్తా - అని అహంభావాన్ని ప్రకటించాడు.

అయితే విప్లవ కవిగా నేను 'ఉద్యమం నెలబాలుడు'లో
"నేను నేను కాదు
నేను అథోలోకానికి పోతున్న
సమాజ విమానాన్ని హైజాక్ చేసినవాణ్ణి
ఖడ్గాన్ని మీటి ప్రచండ జనసంగీతాన్ని సృష్టించిన 'వాణ్ణి' అని అహంకారం ప్రకటించాను. అయితే దళిత విప్లవ కవిగా నేను

చెప్పులు పారేసుకొని
నెత్తుటి మడుగు దాటుతోన్న కాలానికి
కత్తి ఆరె తీసుకొని
కన్నీళ్లతో చెప్పులు కుడుతున్నాను- అని వినమ్రత (మాడెస్ట్)గా ప్రకటించాను.

# జ్ఞాపకాలు

ప్రియురాలి చిరుకోపంలో
చిందిన కన్నీటి చుక్క జ్ఞాపకం

వటవృక్షం మృత్యుశయ్యపై
చిగురించిన చితిమంట జ్ఞాపకం

నడిసముద్రంలో నావను పోగొట్టుకున్న చుక్కాని
తీరాన్ని చేరటం జ్ఞాపకం
స్పార్టకస్ కన్నుల్లో
క్రైపెక్కిన తుదిస్వప్నం జ్ఞాపకం

పొద్దుపొడిచే వేళ
కొక్కొరోకో జ్ఞాపకం

జ్ఞాపకాలు పదునెక్కిన ఆయుధాలు
నిన్నటి జ్ఞాపకాలు నేటి లైట్‌హౌస్
నేటి జ్ఞాపకాలు రేపటి మార్చింగ్ సాంగ్

("The Future Hope is in REMEMBRANCE" -జలీల్ స్ఫూర్తితో)

2, సెప్టెంబర్ 2001

(ఇయాజ్ అహ్మద్ జలీల్ అనే ప్రపంచ ప్రఖ్యాత జర్నలిస్ట్ గత శతాబ్దిని సమీక్షిస్తూ రాసిన వ్యాసంలో ముగిసిన శతాబ్దిలోని జయాపజయాలను గుర్తుంచుకోవడంలోనే భవిష్యత్ నిర్మించబడుతుందని ఇచ్చిన హామి ఈ కవితకు ప్రేరణ)



Scanned with CamScanner

# ఫినిక్స్

కూలిపోతోన్న శతాబ్ది
శిథిల శకలాల్లో
పెనుగులాడుతోన్న
నూతన శతాబ్ది ఫినిక్స్.

ఫినిక్స్ న్యూ మిలీనియమ్

సఖీ! నాగసాకీ!
తల్లీ! ఇంద్రవెల్లీ!!
మీ కన్నీళ్ళ చితాభస్మంలో
రెక్కలల్లారుస్తోన్న ఫినిక్స్‌కు
హీరోస్ వెల్‌కమ్ చెప్పండి.

మా డార్లింగ్! ఫినిక్స్!
అమాయకమైన అడవి ఆకులా
నీ కోసం నిదురలో కలవరిస్తాను
ప్లీజ్! ఫినిక్స్! రా!
ఫినిక్స్ న్యూ మిలీనియమ్
ఫినిక్స్ న్నీ శివసాగరమ్
జానపద పక్షీ! ప్లీజ్ ! రా!

5 డిసెంబర్ 1999

(ఇది న్యూ మిలీనియంకు స్వాగత సంగీతం. ఫినిక్స్ ఈజిప్ట్ జానపద కథలో ఒకపక్షి. అది ఆకాశపు అంచుల్లో ఎగురుతూ వయస్సు మళ్ళిన తర్వాత నేలమీది మంటల్లోకి దూకి బూడిదైపోతుంది. ఆ బూడిద నుండి యవ్వనిగా తిరిగిలేచి ఆకాశానికి ఎగిసిపోతుంది. 2001లో నేను రెండవసారి డెబ్భై సంవత్సరాల ప్రాయంలో రహస్య జీవితానికి వెళ్ళిన తర్వాత అడవిలో రాసిన మొదటి కవిత ఇది)

# నల్లాటి సూరీడు

నల్ల నల్ల సూరీడు
నల్లాటి సూరీడు
నలుపు నలుపు సూరీడు
గెలుపు దారి సూరీడు

అందాల సూరీడు
అందమైన సూరీడు
అందమైన సూరీడు
ఆకు సెప్పుల సూరీడు

॥ నల్ల నల్ల ॥

ఏరువాక సూరీడు
కారు మబ్బుల సూరీడు
సినుకు సినుకు సూరీడు
సిన్నారి సూరీడు

॥ నల్ల నల్ల ॥

జొన్న వెన్ను కన్నుల్లో
జోలపాడే సూరీడు

॥ నల్ల నల్ల ॥

ఉట్టిమీద సూరీడు
మట్టి కుండలో సూరీడు
ఎద్దుకూర సూరీడు
సద్దిబువ్వ సూరీడు

తాటాకు పాకలో
సిందు తొక్కె సూరీడు

॥ నల్ల నల్ల ॥

కొమ్ముకండె సూరీడు
కల్లుగీత సూరీడు
మాతంగి సూరీడు
గోసంగి సూరీడు



Scanned with CamScanner

ఆలిచిప్ప అద్దంలో నవ్వుకునే సూరీడు
నత్తగుల్ల గజ్జె కట్టి నాట్యమాడే సూరీడు

అందాల సూరీడు
అందమైన సూరీడు
అందమైన సూరీడు
అంటరాని సూరీడు ॥ నల్ల నల్ల ॥

సజీవ దహనంలో బూడిదైన సూరీడు
బూడిద నుండి లేచి భగ్గుమన్న సూరీడు
కారంచేడు పొలాలలో నెత్తురొడ్డిన సూరీడు
నెత్తుటి తోవలోన నడక నేర్చె సూరీడు
తుంగభద్ర అలలపైన గోనిసంచిలో సూరీడు ॥ నల్ల నల్ల ॥

సెమట సుక్క స్వర్ణమ్మతో
చెలిమి చేసె సూరీడు
చంద్రవంక ఏసన్నకు
మనసిచ్చిన సూరీడు ॥ నల్ల నల్ల ॥

ఆలీసమ్మ బాసల్లో నిప్పుకణిక సూరీడు
అనిల్ బాబు చూపుల్లో
చురుకు చురుకు సూరీడు
సిక్కోలు కొండల్లో సీమలబారు సూరీడు
గోదారి వరదలకు ఏదురీదే సూరీడు
తెగిపడ్డ శంభూకుని శిరస్సులాంటి సూరీడు
ఏకలవ్యుని తెగిన బొటన వేలు సూరీడు ॥ నల్ల నల్ల ॥
చూపుడు వేలుతో చూడ సక్కని సూరీడు

సందెకాడ సూరీడు
చందమామ సూరీడు



Scanned with CamScanner

నీలిజెండ సూరీడు
నీలాల సూరీడు

శూరడమ్మ సూరీడు
సురకత్తుల సూరీడు
కన్నీళ్ళ సూరీడు
కాలజ్ఞాని సూరీడు

" నల్ల నల్ల "

దమ్మమే సద్దమ్మగా
పురివిప్పిన సూరీడు
శూరుడమ్మ సూరీడు
గెలుపు దారి సూరీడు

" నల్ల నల్ల "

(దళిత సౌందర్యశాస్త్రం చెప్పాలని ప్రారంభించిన నా ప్రయత్నం కొనసాగింపే ఈ పాట)

Scanned with CamScanner

# ప్రేమక్షణాలు - జ్ఞాపకాలు యుగాలు

సమాధి చేయబడ్డ కన్నీటిచుక్క పార్వతి

ఆమె జీవితంలో అంతర్లీనంగా జాలువారిన విషాదం నాకు ఒక్కడికే తెలుసు. దాన్ని ఎవరితోనూ పంచుకోలేను.

'ప్రేమ క్షణాలు - జ్ఞాపకాలు యుగాలు' (పాబ్లోనెరూడా)

ఇప్పుడు నన్ను వెంటాడుతుంది ఒకే ఒక్క జ్ఞాపకం.

రహస్యపు రోజుల్లో ఊహించని విధంగా ఒక వరదలో చిక్కుకొని పోయాం. నీళ్ళు వడిగా ప్రవహిస్తున్నయ్. పైపైకి లేస్తున్నయ్. అప్పటికే ఎదుర్రొమ్ములు దాటుతున్నయ్. బరువైన సంచిని ఎడం చేత్తో నెత్తిమీద పెట్టుకొని కుడిచేత్తో నా చేయి గట్టిగా పట్టుకొని ఆవల ఒడ్డుకు చేర్చింది (1987)

ఇదీ పార్వతికీ నాకున్న సంబంధం.

ఇది జరిగిన తర్వాత చాలా రోజులు "అరేయ్ కున్నీ! నిన్ను ఎలా దాటించానురా..." అని కళ్ళలో కళ్ళుపెట్టి సంతృప్తిగా, సగర్వంగా జవాబు ఆశించకుండానే ప్రశ్నించింది.

ఈ జ్ఞాపకం ఇప్పుడు ఇక్కడ నన్ను వెంటాడుతూనే వుంది. నేను ఒంటరిగా విలపిస్తాను.

జీవితం ఒక్కటి - జ్ఞాపకాలు అనేకం.

పార్వతి పసిపాపగా చినిగిన చీర జోలెలో ఊగింది. ఆడిపాడే వయస్సులో పశువులు కాసింది. సంధ్య వున్నది. కానీ చదువులేదు. పెళ్లీడు రాగానే పీటల మీద పెళ్ళి! వెయ్యిన్నూట పదహార్ల కట్నం ఇస్తానని ఇవ్వలేకపోయిన తండ్రి.. అత్త మంగమ్మ ఆరళ్ళు! చేతకాని మొగుడు-

గ్రామానికి రహస్యంగా వస్తున్న నక్సలైటు దళం: స్వేచ్ఛగా గాలి పీల్చుకోవాలని అన్నలతో అడవులకు ప్రయాణం -(1975)

ఆమె జీవితంలో కోరుకున్నది స్వేచ్ఛ. ఆ స్వేచ్ఛను నేను అనురాగంతో ముద్దు పెట్టుకున్నాను. మేము కలిసివున్న పదిహేను సంవత్సరాల తర్వాత ఒక



Scanned with CamScanner

రోజా ఉదయం (1997) ఆమె "నిన్ను విడిచి వెళ్ళిపోతా" నంది. నిశ్శబ్దంగా సరే అన్నాను.

స్వేచ్ఛ జయించింది. పార్వతి బానిస కాదు.
నేను భానిస యజమానినీ కాదు.
జీవితం ఒక్కటే జ్ఞాపకాలు అనేకం

పార్వతికి పాటలంటే ఇష్టం. కవితలంటే ఇష్టం. చిందంటే ఇష్టం. పోరాటమంటే ఇష్టం. బతుకంటే ఇష్టం. రహస్య జీవితంలో నాతో పాడించుకునేది. చిందువేయించుకునేది కవితలు చదివించుకునేది. ఉద్యమాల ఊపులో అలిసిన నన్ను కాసింత నిద్రపుచ్చేది.

బందిఖానా బృందావనంలో
ఒంటరిదీ ఎవరికీ కానిదీ
ఓ పువ్వు పూసింది
ఓ విరజాజి విరిసింది- అనే నా కవిత చదివి 'ఆ పువ్వు నేనేనా' అని అడిగేది. కాదు అని నేనన్నా ఆమె గురించే రాశానని ఆమె నమ్మకం.

రెండు పెదాలు
ఒకే నిశ్శబ్దం
రెండు జీవితాలు
ఒకే స్వప్నం
నేను చితాభస్మం
ఆమె ఫీనిక్స్ - ఇందుకు పార్వతి అంగీకరించలేదు. కుడి చేతిని రొమ్ముల మీద పెట్టుకుని నేను చితాభస్మం నువ్వే 'ఫీనిక్స్' అనేది.

నాతో కలిసి పాడేది, నాతో పాటు చిందేసేది. పార్వతికి తాళాజ్ఞానం తక్కువ. పాడుతూ పిచ్చిదానిలా తలవూపేది. లయబద్ధంకాని చిటికెలు వేసేది. చిందులో అడుగులు తడబడేవి. అయినా కలిసేపాడేది ఆడేది.

పార్వతి పార్టీలోనే చదువుకుంది. ఖాకీ ప్యాంటు, చొక్కా తొడుక్కుంది. ఒక 'యాక్షన్'లో పాల్గొంది. నాగ్‌పూర్‌లో కొండపల్లి తదితర అగ్రనాయకులతో



Scanned with CamScanner

పాటు అరెస్టయింది. (1979) మృత్యువు లాంటి పోలీసు ఇంటరాగేషన్. .. రెండు సంవత్సరాల జైలు జీవితం గడిపింది. విడుదలయిన తర్వాత పార్టీలో తన పై జరుగుతున్న రాత్రిదాడులకు నిరసనగా ఎవరికీ చెప్పకుండానే వెక్కి వెక్కి ఏడుస్తూ తిరుపతికి వెళ్ళిపోయింది. అందం ఆమెకు శాపమయింది. మంగలి వీరాస్వామి సహాయంతో కూలి చేసుకుబతికింది. "పార్వతి తిరుపతిలో వేశ్యావాటికలో వున్నది. శరీరం అమ్ముకుంటున్నది. (Yama, the Pit) పార్టీ బయటకు వచ్చాను. ఆమె చుట్టూ బుసకొడుతున్న వివాదం విన్నాను. అప్పటికి పార్వతి నాకు తెలియదు. ఎలా వుంటుందో తెలియదు. ఎలా మాట్లాడుతుందో తెలియదు. ఎలా నవ్వుతుందో తెలియదు. ఎలా కంటతడి పెడతాదో తెలియదు. అయినా పార్టీ రాష్ట్రకమిటీ చర్చల్లో నేనొక్కడినే తెలియని పార్వతి కోసం తెగబడి వాదించాను.

పార్వతిపై ఒకవైపు ఈ చర్చ జరుగుతుండగానే భళ్ళుమని తెల్లవారినట్లు ఒక వార్త. ఆమె అప్పటికే తిరుపతి వదిలి ఆరు నెలలుగా ఖమ్మం జిల్లా అడవుల్లో అగ్నివీణ మీటుతున్నదని-

చివరకు రాష్ట్రకమిటీ పార్వతిని వెలివేయలేదు. అడవిలో దళాలతోనూ ఉండనివ్వలేదు. ఆమె కోసం దళ సభ్యులు కొట్టుకులాడుతారని కమిటీ ఆందోళన. అందుకని ముసలివాడు సత్యమూర్తి డెన్ కీపర్‌గా ఉండాలని ఫర్మానా. అడవిలోనే పార్వతి వుండాలనే నావాదన ఓడిపోయింది. అలా పార్వతి నా జీవితంలోకి తడబడుతూ నిశ్శబ్దంగా ప్రవేశించింది. (1981)

ఆమెను మొదటిసారి చూశాను. ఆమె ఎర్రగా కనిపించింది. ఎరుపు నలుపు జమిలి రంగుల నేత చీర కట్టుకున్నది. జాకెట్ ఒకపక్క చిరిగి వుంది ముక్కు కొట్టొచ్చినట్టుగా వుంది. పారేసుకున్న కళ్ళు. ఆమె వేళ్ళు పొడవుగా వున్నాయి. మాటలు సన్నసన్నగా ఎక్కడనుండో వస్తున్నట్టున్నాయి. "నేను అడివికి వెళ్ళిపాతాను. గిరిజన కామ్రేడ్స్ కు తిరిగి వస్తానని చెప్పాను" అంది. పార్టీ నిర్ణయం చెప్పి 'నీఇష్టం' అన్నాను. నేను అనారోగ్యంగా వున్నాను. నన్ను పది సంవత్సరాలన్నా బతికించమని ప్రాధేయపడ్డాను. 'అలాగే' అని నవ్వింది. తనను రాజకీయంగా అభివృద్ధి చేయమని ఆమె కోరింది. అలాగేనని నేనూ నవ్వాను. ఇలా పరస్పరం ఒకరికొకరం వాగ్దానాలు చేసుకున్నాం. మేము కలిసి జీవించడానికి ఇదే "షీట్ యాంకర్"



Scanned with CamScanner

పార్టీలో జరిగిన ఆంతరంగిక పోరాటంలో పార్వతి నాతో గట్టిగా నిలబడింది. గెలుస్తామని ఆశపడింది. నన్ను పార్టీనుంచి తొలగించినప్పుడు చాపమీద దొర్లు కుంటూ చాలాసేపు ఏడ్చింది. కన్నీళ్ళు తుడుచుకొని ఒకసారి మనసారా నవ్వింది, నవ్వించింది.

"సత్యమూర్తి ఏక్‌తార, అతని వెంట ఎవరూలేరు, చిల్లిగవ్వ కూడాలేదు. వాడు బతకడు, నిన్ను బతికించలేడు-పార్టీలోనే వుండు" అని పార్టీ నాయకత్వం పంపిన సందేశాన్ని ముక్కలుగా చించివేసింది. ఆ రోజుల్లోనే 'పొద్దస్తమానం పనిపాటల్లోపడి కన్నెత్తి అయినా చూడనందుకు అలిగి కవిత కన్నవారింటికి వెళ్ళిపోయింది' అని పది వసంతాల్లో నేను రాయడాన్ని తనంగీకరించలేదు. కవితను కన్నవారి నుండి తీసుకరమ్మని లొల్లి చేసింది, బతిమాలింది, అలిగింది, కోప్పడ్డది. మేం ఇద్దరం నీవద్ద కలిసే వుంటామని చెప్పింది. ఆమె స్పందనకు నా ప్రతిస్పందనే 'నెలవంక' పొలాలలో వరిగింజ ఏరుకునే వేళలందు అమ్మా నను కన్నందుకు విప్లవాభివందనాలు- అనే చోట "వరిగె" అనే పదాన్ని అందించిందామె. ఈ కంట్రిబ్యూషన్‌కి ఆమె ఎంతో గర్వపడేది. "వరిగె" అనేపదం నీకిచ్చింది నేనేకదా" అనేది. అరచేతికి గోరింటాకు పెట్టుకుంటూ ఇది నీ కవితలో రాయగలవా అని ఎగతాళి చేసేది.

"గోధూళివేళ అరచేతిలో గోరింటాకు ఎరుపెక్కు వేళ తిరిగి లేస్తాను" అని రాశాను. ఎవరైనా ఈ చరణం బాగున్నదని అంటే ఆమె నాకళ్ళలో కళ్ళుపెట్టి అభివాదం చేసేది.

పార్వతి చనిపోయిన తర్వాత ఒక చీర మడతల్లో ఆమె రహస్యంగా భద్రపరుచుకున్న నలగని "నెలవంక" ప్రతిదొరికింది. 'నెలవంక' మా ఇద్దరి వేలిముద్ర. శివసాగర్ పార్వతికి ఇచ్చిన జ్ఞాపిక. అది మా సంతానం. పార్వతిని నిలువుటద్దంలోనే చూడాలి. భూతద్దంలో కాదు.

పార్వతిని పార్వతిగానే అభిమానించి, ఆవిష్కరిద్దాం. ఆమె పీపుల్స్‌వార్ మొదటి తరానికి చెందిన మహిళా కార్యకర్త. బహుశా ఆర్గనైజింగ్ కమిటీ రోజుల్లో (1975-79) మొదటి మహిళా దళ సభ్యురాలు. "క్రాంతి" నిర్వహణలో నాకు తోడ్పడింది. నేను పార్టీ జనరల్ సెక్రటరీగా వుండగా తనకు చేతనైన సహాయాన్ని అందజేసింది. ఆమె అసమాన సామాన్య కార్యకర్త. "షి ఈజ్ ఎ కామ్రేడ్ ఇన్

యాక్షన్' పీపుల్స్ వార్ ఉద్యమంలో ఒక బిందువు. 'ఆటుపోటుల్లో ఒక చినుకు, మువ్వల సవ్వడి- మిణుగురు పురుగు, పార్వతికీ నాకూ వున్న సంబంధం గురించి నాలో నాకే నిజంగానే ఒక తాత్విక చర్చ జరుగుతూ వుండేది. 'ఐక్యత తాత్కాలికం', వైరుధ్యాలు శాశ్వతం అనే సూత్రం మా సంబంధాల్లో కనిపించటం లేదేమిటి అని ప్రశ్నించుకునేవాణ్ణి.

రహస్య జీవితం నుండి మేము బయటకు అడుగుపెట్టిన తర్వాత మా మధ్య వైరుధ్యాలు సన్నసన్నగా ప్రారంభమయ్యాయి. చుట్టూ వున్న సమాజాన్ని ఆమె ప్రభావితం చేయలేక పోయింది. సమాజమే ఆమెను ప్రభావితం చేసింది. ఒక నూతన నిర్వచనంతో జీవితపు ముంగురుల్ని సరిదిద్దుకోవాలనే ప్రయోగం ఎటూ తేలక ముందే మరణం ఆమెను అన్యాయంగా తన్నుకు పోయిందనేదే నా పరివేదన.

నిన్న కాక మొన్న పార్వతీ నేనూ పరస్పరం బహిరంగంగానే తీవ్రంగా వాదులాడుకున్నమాట వాస్తవమే. ఇప్పుడు ఆ విషయాలు ప్రస్తావించను. వీడని కౌగిలి వీగిపోయింది. పార్వతి మరణం ముందు నేను వినమ్రుణ్ణి. చనిపోయిన పార్వతి తన అంతిమ యాత్రకు నన్ను పిలవలేక పోయింది. ఆమె మిత్రులైనా పిలిచి వుండాల్సింది.

'అరేయ్ ! నీవు చనిపోయిన తర్వాత నేను ఎలా బతకాలి' అని అప్పుడప్పుడూ పార్వతి ప్రశ్నించేది. ఇప్పుడు పార్వతి చనిపోయింది. నేను ఎలాగో ఒకలాగా బతుకుతాను.

Dear Parvati,
love me without love

మీ శివసాగర్

8-03-1999 చూపు

(కాత్యాయని సంపాదకురాలిగా నిర్వహిస్తున్న "చూపు" పత్రికలో ప్రచురించబడింది. ఇది నా రెండో భార్య పార్వతి చనిపోయినపుడు రాసింది. దీన్ని దగ్గరుండి నాతో రాయించిన వాడు "లెల్లే సురేష్")



Scanned with CamScanner

# అమరులు మిణుగురు పురుగులు

రేసు గుర్రంలా
పదం తొక్కుతున్న
చరిత్రగమనంలో

పెదానికీ పెదానికీ మధ్య గర్జిస్తున్న మహాసముద్రం
సురకత్తికీ చిరు దీపానికీ మధ్య
పాకుతున్న మృత్యువు
శిథిలమైన శిరస్త్రాణాలు
చనిపోయిన గుర్రపునాడాలు

రేసు గుర్రంలా
కదం తొక్కుతున్న
చరిత్రగమనంలో

ప్రేమలో కరిగిపోయిన అందమయిన పియోనోలు
నవ్వుతూ ఏటికి ఎదురీదుతున్న శవపేటికలు
సైన్యాధికారి దుస్తుల్లో వెంటాడుతున్న మృత్యువు
వెన్నెల్లో సన్నాయి ఊదుతున్న పసిపాపలు

కాలం కన్నీళ్ళ సాక్షిగా చెబుతున్నాను వినండి!

చనిపోయిన ప్రతి శిశువు నుండి
నేత్రాలున్న పిస్తోల్ లేస్తుంది



Scanned with CamScanner

ప్రతి గాయం నుండి
హృదయమున్న బుల్లెట్ పుష్పిస్తుంది
అమరులు మిణుగురు పురుగులు

మిత్రమా!
జవరాలి జఘనాల చుట్టూ
కవితలల్లడం లేదెందుకని
నన్ను పదే పదే ప్రశ్నిస్తున్నావు గదూ?

రా! వీధుల్లో ప్రవహిస్తున్న రక్తం చూడు!
వీధుల్లో ప్రవహిస్తున్న రక్తం చూడు!
వీధుల్లో ప్రవహిస్తున్న రక్తం చూడు!

27-02-2000

(కా॥ నల్లా ఆదిరెడ్డి, యర్రం సంతోష్‌రెడ్డి, మురళి ప్రభృతులు అమరులైనపుడు. పాబ్లో నెరూడాకు కృతజ్ఞతలతో)



Scanned with CamScanner

# పిచ్చివాడి పాదముద్ర

క్లాక్ టవర్‌కు వేలాడుతోన్న
వేశ్య విషాద స్తన్య సంగీతం మీద
పిచ్చివాడి పాదముద్ర

సజీవ దహనంలో బూడిదైన
కంచిక చర్ల కోటిగాడి
అంటరాని స్వప్నం మీద
పిచ్చివాడి పాదముద్ర

నెత్తురు కక్కుతోన్న
నాగేటి చాళ్ళమీద
కాలం కసితో పెట్టిన నిశాని
పిచ్చివాడి పాదముద్ర

పిచ్చెక్కిన చందమామ
మత్తెక్కిన సముద్రానికి
రాసిన తొలిప్రేమ లేఖలో
పిచ్చివాడి పాదముద్ర

ఈ పిచ్చివాడి పాదముద్ర
కన్నీళ్ళ కీకారణ్యంలో
గాయపడ్డ కలత నిద్ర

25-06-2000

(మయకోవస్కీ The Foot Prints of The Mad Man (పిచ్చివాడి పాదముద్రలు) ప్రేరణతో రాశాను)



Scanned with CamScanner

# చిక్కడు దొరకడు
## (The Most Wanted Man)

అతని రహస్య స్థావరాలను గుర్తించండి
సీమాంతర సరిహద్దుల్ని వెంటనే సీల్ చేయండి

అతడు తప్పించుకు పోకుండా
ఉప గ్రహాల కళ్ళకు భూతద్దాలు పెట్టండి
అతని ఉనికిని పసికట్టడానికి
జె-స్టార్ గూఢాచారి విమానాన్ని
రంగంలోకి దించండి
ఎందుకయినా మంచిది
న్యూయార్క్ ఆర్థిక శిఖరాల శిథిలాల్లో
పెంటగాన్ శకలాల్లో
అతడు చచ్చయినా దొరుకుతాడేమో
ఒక ప్రయత్నం చేసి చూడండి.

బ్లూచిప్‌లో, నాస్ డాక్‌లో
నిక్కీలో, సెన్ సెక్స్‌లో
కుప్పకూలుతోన్న స్టాక్ మార్కెట్లలో
అతడు పళ్ళికిలిస్తున్నాడని అంటున్నారు
ఒక కంట కనిపెట్టండి

అతడు ఏ Bushలో దాగి వున్నాడో
గట్టిగా గాలించండి



Scanned with CamScanner

'ఆపరేషన్ అనంత న్యాయాన్ని'
కిట్టీహాక్ నౌహక నౌక మీద మోసుకొచ్చి
అనాక్స్ రాడర్‌లతో, ఈగల్ ఫైటర్లతో
దేశ దేశాల జనంగానికి
2 వేపలు 5 రొట్టెలుగా పంచండి

మీటనొక్కి,
సైబర్ యుద్ధతంత్రాన్ని కదలించండి
దేఖో! భయ్యా! దేఖో!
భయ్యా! భయ్యా! దేఖో!
అతనికి ముఖం లేదు.
అడుగు జాడల్లేవు
వేలిముద్రల్లేవు,
చిరునామాలేదు
అతడు గ్లోబల్ ఉగ్రవాది
పౌర విమానాలను - యుద్ధ విమానాలుగా
మార్చిన మహామాంత్రికుడు
అతడు ఆల్ ఖైదా
ఇంతిపధా
అతడు జీహాద్‌లో షాహీద్
అతడు Terrible Tuesday
అతడు మానవ బాంబు
అతడే The Most Wanted Man
అతని పేరు చిక్కడు దొరకుడు

అతడు చిక్కినా చిక్కకపోయినా
దొరికినా దొరక్క పోయినా
స్టాట్యూ ఆఫ్ లిబర్టీ సాక్షిగా
అతన్ని వేధించి, వెంటాడి, వేటాడి
హతమార్చడానికి సాహసించండి
GOD BLESS అమెరికా!

14-10-2001

(ఈ కవితలో చిక్కడు దొరకడు మరెవరో కాదు 'బిన్‌లాడెన్'. ఈ కవితపై దేవరకొండ బాలగంగాధర్ తిలక్ (1921-66) 'అమృతం కురిసిన రాత్రి'లో "పరారయిన వ్యక్తికోసం" అనే కవిత ప్రభావం కన్పిస్తుంది)

Scanned with CamScanner

## జీవితమా!
## నాయన్ననాన్ని తిరిగి నాకివ్వు!

జీవితమా!
నాయన్ననాన్ని తిరిగి నా కివ్వు!
పొదలో పొంచివున్న అడివి ఎలుగు
నాపై క్రూరాతి క్రూరంగా దాడిచేసే వేళ

నడిరాత్రి వెన్నెలమ్మ
నిశ్శబ్దంగా నా దరి చేరి
ప్రేమతో నన్ను సాదరంగా అనునయించే వేళ

జీవితమా!
నాయన్ననాన్ని తిరిగి నాకివ్వు
జీవితానికి మరణానికి మధ్య
నన్ను హల్లో, అని పలకరించే
సరిహద్దు రేఖ మీద
పసి పాపలాంటి వృద్ధాప్యంలో
నిబ్బరంగా నిలబడి
చిరుగాలి సితారా సంగీతాన్ని
పలికించే వేళ, పలవరించే వేళ

జీవితమా!
నాయన్ననాన్ని తిరిగి నాకివ్వు

24-02-2002

(ఖమ్మం అడవిలో జనవరి 2002లో మా రాజకీయ పాఠశాలను పోలీసులు చుట్టిముట్టి నప్పుడు తప్పించుకున్న మర్నాడు రాసిన కవిత ఇది)

# అల్లాహో అక్బర్!

మిస్టర్! ఫూకియామా!
గ్లోబల్ దండాలు.
మిస్టర్! ఫ్రాన్సిస్ ఫూకియామా!
నోబెల్ దండాలు
నీ మస్తిష్కం టెస్ట్‌ట్యూబ్‌లో
చరిత్రను పరిశోధించి
చరిత్ర ముగిసిందన్నావు
చరిత్ర చరమగీతం పాడిందన్నావు
వైకుంఠపాళీ వ్యవస్థకు
అవతల మరి ఇంకేమీ లేదన్నావు.

మిస్టర్! ఫూకియామా!
సరికొత్త అబద్ధాల గ్లోబల్ ప్రవక్తా!
చరిత్ర ముగిసిందెక్కడ?
పరస్పరం సంఘర్షించిన శక్తుల్లో
చరిత్ర పుట్టి పురోగమిస్తోంది.

ఆఫ్ఘన్ రణరంగంలో
బి-2 యుద్ధ విమానం
బస్టర్ బాంబులతో
చరిత్రను తిరగరాయాలనుకుంది

చమన్ శరణార్థి శిబిరంలో
కన్నీట తడిసిన

అల్లాహో అక్బర్
ఒక విలాపగీతమయింది

కాందహార్ కనికట్టు ముట్టడిలో
నెత్తురొలికిన,
అల్లాహో అక్బర్
ఒక రణన్నినాదమయింది

తొరాబొరా పర్వత గుహల్లో
దాక్కొన్న ఇస్లామిక్ స్వప్నం
అల్లాహో అక్బర్!
ఒక సంకుల సమరమయింది.
అల్లాహో అక్బర్!
ఒక గ్లోబల్ ఖడ్గమయింది.

పంజాషీ పర్వతలోయల్లో
కురిసిన తొలిమంచు బిందువులో
గాజాస్ట్రిప్‌లో
పాలస్తీనా బాలలు
కసితీరా విసురుతోన్న రాళ్ళల్లో
జెరూసలంలోని
ఆల్-అక్సా మసీదు గోపురంలో
హమాస్ ఆత్మాహుతి దళాల
అంకితభావంలో
మట్టికాళ్ళ మహారాక్షసితో
యుద్ధానికి సర్వసన్నద్ధమవుతోన్న
ఇరాక్ ఇసుక రేణువుల్లో
అల్లాహో అక్బర్
ఒక విలాపగీతం

అల్లాహో అక్బర్
ఒక రణన్నినాదం
అల్లాహో అక్బర్
ఒక సంకుల సమరం
అల్లాహో అక్బర్
ఒక గ్లోబల్ ఖడ్గం

మిస్టర్! ఫూకియామా!
సరికొత్త అబద్ధాల గ్లోబల్ ప్రవక్తా!
చరిత్ర ముగిసిందెక్కడ?
పరస్పరం సంఘర్షించిన శక్తులలో
చరిత్ర పుట్టెను'

మిస్టర్! ఫ్రాన్సిస్ ఫూకియామా!
చిరంజీవి మానవుడే
యుగాల మధ్య వారధి
చిరంజీవి మానవుడే
చరిత్ర రథసారథి

2-03-2003

(ఈ కవిత నియోలిబరలిజం తాత్విక వాదానికి వ్యతిరేకంగా సంధించ బడింది. అమెరికా యుద్ధోన్మాదంతో పోరాడుతున్న ముస్లిం పోరాటయోధులను గుర్తిస్తూ, కీర్తిస్తూ రాసిన కవిత ఇది. ఇరవై సంవత్సరాల క్రితం అఫ్ఘనిస్తాన్‌లో రష్యన్ సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడుతున్న ముస్లిం యోధులను కీర్తిస్తూ అల్లాహో అక్బర్ రాయాలనుకున్నాను. ఇరవై సం॥ల తర్వాత అమెరికా సామ్రాజ్య వాదులకు వ్యతిరేకంగా పోరాడుతోన్న ముస్లింయోధులను కీర్తిస్తూ రాయవలసి వచ్చింది)

# ఖబడ్దార్

ఖబడ్దార్! ఖబడ్దార్! ఖబడ్దార్!
అమెరికా సామ్రాజ్యవాదీ!
అమెరికా యుద్ధోన్మాదీ!
ఒరే! మట్టికాళ్ల మహమ్మారి!
అంకుల్ శ్యామ్! యాంకీ బుష్!

ఫాల్కన్లు, లాన్సెర్‌లు
టొమహాక్‌లు, టాయ్ క్యాట్‌లు
క్రూజ్ మిసైళ్లు, అప్పాచీలు
అధునాతన ఆయుధాలు
ఎన్నయినా, ఏమయినా
బాగ్దాద్ పొలిమేరల్లో
ఇరాక్ ప్రజల చేతుల్లో
(నువ్వు) కుక్క చావు చస్తావురో!

॥ ఖబడ్దార్ ॥

తిగ్రీస్ నది వరదలాగ
షామియ ఇసుక తుఫానులాగ
ఉమ్‌కసర్‌లో, నసిరియాలో
హోరా హోరీ పోరాటం
వీధి వీధి పోరాటం
ప్రతిఇల్లూ ఒక రణరంగం
నడుస్తున్న చరిత్రలో
నేడు బాగ్దాడ్ ఒక స్టాలిన్ గ్రాడ్!

॥ ఖబడ్దార్ ॥



Scanned with CamScanner

(నీ) చమురు రాజకీయాలకు
జనం నెత్తురివ్వలేరు
డాలర్ సెను భూతానికి
జోలపాట పాడలేరు
ప్రపంచ పోలీసోడికీ
జోహుకుం పలకలేరు
ప్రపంచ ప్రజల కోపాగ్నిలో
నీవు మాడి మసై పోతవురా!

॥ ఖబడ్దార్ ॥

న్యూయార్క్‌లో, చికాగోలో
లండన్‌లో, ఆక్లాండ్‌లో
డౌన్‌టౌన్, సిడ్నీలో
కైరోలో, అమ్మాన్‌లో
ఢిల్లీలో, పెషావర్‌లో
భూగోళం నలుమూలల
శాంతి సమర సంగీతం
గుండెగుండెలో మండే
మానవ జీవన గానం
గ్లోబల్ మానవహారం
ఉప్పొంగే సముద్రమై
నిన్ను చుట్టి ముట్టి దహిస్తుంది

॥ ఖబడ్దార్ ॥

6-04-2003

(నిజాం వ్యతిరేక తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో దానిని బలపరుస్తూ ఆనాటి అభ్యుదయరచయిత అవంత్స సోమసుందర్ "ఖబడ్దార్! ఖబడ్దార్ నైజాం పాదుషాకి హో" అనేపాట నమునాలో ఈ పాట రాయడం జరిగింది)

# సద్దాంకు ప్రేమలేఖ

డియర్ సద్దాం,
ఐ లవ్ యు,
నిన్ను ప్రేమిస్తున్నాను.

తుగ్రీస్ నదినీ,
కుర్ధిస్తాన్ కొండల్నీ,
బాగ్దాద్ వీధుల్ని,
ఇరాక్ ఇసుక రేణువుల్నీ,
ప్రేమించే నీ ప్రేమను
ప్రేమిస్తున్నాను.

మై డియర్ సద్దాం,
నిన్ను ప్రేమిస్తున్నాను.
నీ చిరునవ్వును
ప్రేమిస్తున్నాను.
నీ కన్నీళ్ళను
ప్రేమిస్తున్నాను.
నీ పోరాట సౌందర్యాన్ని
ప్రేమిస్తున్నాను.
కర్జూరంలా తియ్యనయిన వాడా!
ఐ లవ్ యు
నిన్ను ప్రేమిస్తున్నాను

మై డియర్ సద్దాం
హ్యాంగింగ్ గార్డెన్‌లో
పరిమళించే పూలతావి నీవు



Scanned with CamScanner

అల్‌హిజారాలో రగిలే
సుడిగాలి పరాక్రమం నీవు-
గార్డెన్ ఆఫ్ ఏడెన్‌లో
ఇప్పుడు జరుగుతోన్న
స్వేచ్ఛా పోరాటానికి
సంకేతమైన వాడా!
సంగీతమైన వాడా!
ఓడి గెలిచిన వాడా!
నీవున్నా, లేకున్నా
ఐ లవ్ యు
నిన్ను ప్రేమిస్తున్నాను
ఇరాక్ ఇసుక రేణువుల్ని
ప్రేమించే నీ ప్రేమను
ప్రేమిస్తున్నాను.

(హెచ్‌ఆర్కెకు కృతజ్ఞతతో...)

10-04-2003

(ఇరాక్ స్వాతంత్ర్యం కోసం నిలిచి అమెరికన్ యుద్ధోన్మాదుల దురాక్రమణ పంథాకు వ్యతిరేకంగా నిలబడి వీరోచితంగా పోరాడిన దేశభక్తునిగా సద్దాంను నేను గుర్తించి గౌరవించి ప్రేమిస్తున్నాను. అతనిమొత్తం రాజకీయజీవితంలో అనేక ఒడిదుడుకులు ఉన్నమాటన నిజమే అయితే అతడు సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట యోధునిగా చరిత్రలో నిలబడ్డాడు అందుకనే ఈ ప్రేమ)

Scanned with CamScanner

# బాగ్దాద్ బందోబస్తుకు చౌకీదార్లు కావలెను

బాగ్దాద్ బందోబస్తుకు
చౌకీదార్లు కావలెను
ఇరాక్ కురుక్షేత్రంలో
భగవాన్ బుష్
అమెరికా యాసలో
ప్రవచిస్తోన్న గీతారహస్యం
అర్థం చేసుకోవడం అర్హత

బుష్యాశ్రమంలో
స్వామీ రమ్స్ ఫెల్డ్ వినిపిస్తోన్న
రామాయణ పారాయణానికి
పారవశ్యం చెందడం అర్హత

అమెరిక 'నిజాన్ని'
భారతీయం చేయడం అర్హత
శ్రీలంక పరాభవాన్ని
పట్టువస్త్రంగా ధరించుట అర్హత
పరాయి దేశంలో
సగౌరవంగా కుక్క చావు చావడం
అర్హతల్లోకల్ల అర్హత
బాగ్దాద్ బందోబస్తుకు
చౌకీదార్లు కావలెను.
పరిస్థితి ప్రమాదకరంగా ఉంది
నడిరాత్రి బాగ్దాద్ ఆకాశంలో



Scanned with CamScanner

కనిపించీ కనిపించని సద్దాం
భూతం
యుద్ధానికి రమ్మని తొడకొట్టి
సవాల్ విసురుతున్నది.
సైన్లైన్ల ప్రాణం తీస్తున్నది

పరిస్థితి మహా ప్రమాదకరంగా ఉంది
అర్హతల్లాగే బాధ్యతలూ
బరువుగానే వుంటాయి
సద్దాం భూతాన్ని చుట్టుముట్టి బందీచేసి
టార్చర్ చాంబర్‌కు పంపి
ఇరాక్ ప్రజల విముక్తి సాక్షిగా
అల్ నసార్ చౌరస్తాలో
అతన్ని బహిరంగంగా ఉరితీయడం
మీ బాధ్యత

మా పారితోషికానికి
పరిమితుల్లేవు
మీపై మా శ్రద్ధకు
హద్దుల్లేవు

బతికుండే వాళ్లను
కొంగు బంగారంలా చూసుకుంటాం
చనిపోయే వాళ్ల ఆత్మలను
అనంతలోకాల్లోనికి ఉచితంగా
సురక్షితంగా రవాణా చేస్తాం



Scanned with CamScanner

శవాల్ని ప్లాస్టిక్ శవపేటికలో ఉంచి
ఇళ్లకు భద్రంగా బట్వాడా చేస్తాం
జాతీయ గీతం వినిపిస్తాం

బాగ్దాద్ బందోబస్తుకు
చౌకీదార్లు కావలెను
చౌకీదార్లు కావలెను

21-07-2003

(గమనిక: ఇది శివసాగరుని కవిత కాదు. యూనివర్శల్ అథారిటీ వారి యాడ్ www.usa.com)

Scanned with CamScanner

# ప్యాపిలి! ప్యాపిలి!

గణపతి మాదిగా
నీవు హైటెక్ గణపతివి కాదు.
ఏ మాదిగ పార్వతి
స్వహస్తాలతో
నలుగుపిండి నుండి
ముద్దు ముద్దుగా
నీ రూపం దిద్దుకుందో నాకు తెలియదు
ఏ అంటరాని శివుడు
నీ శిరస్సు తీసి
ఏనుగు తల అతికించాడో
అదీ నాకు తెలియదు
నీ దంతాన్ని పీకి దానితో
ఏ వ్యాస మహాభారతం
రాశావో కూడా నాకు తెలియదు
గణపతి మాదిగా!
ఏనుగు దంతంతో
చాటంత చెవులతో
ఏకదంతంతో, లంబోదరంతో
ఎలుక మీద స్వారీ చేస్తూ
కుడుములు, ఉండ్రాళ్ళు సేవిస్తూ
నీవు నిజంగానే
గణపతి వై పోయాననుకొన్నావు
గణపతి మాదిగా !
నీవు మాదిగ గణపతివి - హైటెక్ గణపతివి కాదు
నీవు...నీవు....



Scanned with CamScanner

నడివీధిలో తలెత్తుకొని
సగర్వంగా ఊరేగాలని
సాహసించినందుకు
రాళ్ళవర్షం, పట్టుడు కట్టెలు,
వేటకొడవళ్ళు, నెత్తుటి గాయాలు!
ఏమయితేనేం?
చివరకు ఊరుబయట
ఊరేగింపుగా వెళ్ళి
అంటరానిదేవునిగా
ఓడిగెలిచిన వీరునిగా
నీళ్ళల్లో కన్నీళ్ళతో
కరిగిపోయావు
ఆ కన్నీళ్లలో
వికటంగా నవ్వే
పూజా పుష్పాలు !
ఓహో! వినండి!
జనులారా! కనండి!
నా దేశంలో రెండు గ్లాసులు
ఇద్దరు దేవుళ్ళు
నా దేశం అసలు పేరు ప్యాపిలి !
అది చిరు చీకటిలో రేపటి జాబిలి!!

(బహుజన కెరటాలు, అక్టోబర్ 2003)

(ప్యాపిలిలో గణపతిని ఊరేగించాలనుకున్న దళితులపై జరిగిన దాడి సందర్భంగా)

## నేను

నేను మునిగే పడవలో
హాయిగా నిద్రపోతున్నాను
వల విసిరి
కలల చేపల్ని పట్టుకుంటాను.

నేను ఎడారి ఇసుకలో
బహుదూరపు బాటసారిని
ఒయాసిస్ కర్జూర సౌందర్యాన్ని
గాఢంగా ముద్దెట్టుకుంటాను.

నేను గుజరాత్రిలో
వెన్నెలను
కూలిన బాబ్రీమసీద్
శిథిలాల్లోని కొన ఊపిరిని
నేను కార్గిల్ సరిహద్దుల్లో
తల తెగిన గడ్డిపోచను

నేను మునిగే పడవలో
హాయిగా నిద్రపోతున్నాను
వల విసిరి
కలల చేపల్ని పట్టుకుంటాను
నేను 11/9న
వినిపించని నిశ్శబ్ద క్షణాన్ని
అమెరికాను
నిలువెత్తు ముంచిన
హరికేన్ ఇసాబెల్లాను



Scanned with CamScanner

కాంకూన్ సముద్రతీరంలో
పోటెక్కిన ప్రతికూల పవనాన్ని
తుగ్రీస్ కళ్ళల్లో
పెల్లుబికే కన్నీటి కెరటాల పరిమళాన్ని

నేను నిప్పును, నీరును
రణరంగంలో పోరాడే
లక్షలాది సైనికుల్లో
నేనొక సైనికుణ్ణి
సైనికుణ్ణి నేనే!
రణ రంగాన్నీ నేనే!

నేను మునిగే పడవలో
హాయిగా నిద్రపోతున్నాను
వలవిసిరి
కలల చేపల్ని పట్టుకుంటాను

నేను సమాధి పక్క
నవ్వుతూ కూర్చున్నాను
హృదయ తంత్రుల్ని మీటి
జీవన సరాగాన్ని వినిపిస్తాను.

2 నవంబర్ 2003

(శారీరకంగా అస్వస్థత, మానసికంగా ఉల్లాసంగా ఉన్న ఒకానొక మనోస్థితిని వివరించడానికి రాసిన కవిత ఇది)



Scanned with CamScanner

శారీరకంగా మృత్యుశయ్యను చేరుకొన్నా రాజకీయంగా నవనవోన్మేషితంగా ఉన్నానని తెలియజేసే కవిత ఇది.

ఈ కవిత నా వర్తమాన మనోధర్మాన్ని (సైకాలజీ) ని తెలియజేస్తుంది.

నేను నిప్పును, నీరును
రణరంగంలో పోరాడే
లక్షలాది సైనికుల్లో
నేనొక సైనికుణ్ణి
సైనికుణ్ణి నేనే!
(రణ (రంగాన్నీ నేనే!

ఇవి (ప్రముఖ తత్వవేత్త 'హెగెల్' మాటలు.)

6-6-2004

విశాఖపట్నం

Scanned with CamScanner

# "రండి! మమ్మల్ని రేప్ చెయ్యండి"

"రండి! మమ్మల్ని రేప్ చెయ్యండి!"
అన్న నినాదం ఆయుధమయింది,
ఆయుధం అగ్ని శిఖ అయింది,
అగ్నిశిఖ మణిపూర్‌ను మండించింది.
ఓహో! ఇప్పుడు మణిపూర్ మండుతోంది.

"సైనికులారా! రండి! మమ్మల్ని రేప్ చెయ్యండి!"
మనోరమ తొడలమధ్య గాయం చేసిన
బులెట్‌కు కూడా మగతనం ఉన్నట్లే ఉంది
ఏం చెప్పను?
అస్సాం రైఫిళ్ళ వృత్తి, కనిపించని పశు ప్రవృత్తి అయింది.!

ఇంఫాల్‌లో, కాంగ్లో ఫోర్ట్‌లో,
అస్సాం రైఫిల్స్ బ్యారెక్స్ ఎదుట,
మహిళల దిగంబర ప్రదర్శన ఒక రణన్నినాదమయింది
అగ్నిపర్వత మయింది, ఉద్విగ్న గీతమయింది.

"భారత సైనికులారా! రండి! మమ్మల్ని రేప్ చెయ్యండి!"
అన్న నినాదం
దగ్ధమైన సూర్యుని చితాభస్మమయింది,
నడిరాత్రి విశాల ఆకాశంలో నిశ్శబ్దంగా విలపించే
చంద్రుని కన్నీళ్ళయింది,
మట్టి పొరల్లో ఎగసిన పోరాట పరిమళమయింది.



Scanned with CamScanner

భారత సైనికులారా! రండి! దమ్ముంటే మమ్మల్ని రేప్ చెయ్యండి"

మనోరమ'ను చేసినట్లే చెయ్యండి'

28-08-2004

(తీవ్రవాది అని అస్సాం రైఫిల్స్ మనోరమదేవిని అరెస్టు చేసి, చిత్రహింసలు పెట్టి, మానభంగం చేసి, కాల్చి చంపారు. ఈదురంతానికి నిరసనగా అస్సాం రెజిమెంట్స్ బారెక్స్‌కు ఎదురుగా మహిళలు చేసిన దిగంబర ప్రదర్శన- 'భారత సైనికులారా ! రండి! దమ్ముంటే మమ్మల్ని రేప్ చెయ్యండి!' అని సవాల్ విసిరింది)

Scanned with CamScanner